


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 02, జూలై 2025 16 పేజీలు


## డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 8వ పేజీలో...



# మాట తెచ్చిన తంటా.....





### వరంగల్‌లో టార్గెట్ అయినా కొండా దంపతులు..

2 లో..

కొండా ఇష్టారాజ్యం

## ఇపుడు కొండా దారేటు

### ఒక పక్క స్వపక్షంలో ప్రతిపక్షం మరోపక్క ప్రతిపక్షానికి స్వరమైన మాట

హన్మకొండ బ్యూరో, జూలై 1, ప్రభాత వార్త : మాట జారితే అది సరిదిద్దుకోవడం చాలా కష్టం అవుతుంది. మామూలు వ్యక్తులు మాట్లాడితే అది వేరే సంగతి. తెలంగాణ రాష్ట్రంలో మంత్రి హోదాలో ఉన్న భర్త ఆశామాసి నాయకుడు కాదు. అతని మాటే శాసనంగా నడిచింది. అలాంటి బలమైన నాయకుడు ఇటీవల తాను తానుగా మాట్లాడిన మాటలు తంటా లు తెచ్చి పెట్టాయి.ఏకంగా గత ఎన్నికల్లో 80 కోట్లు ఖర్చు చేసి గెలిచానని చెప్పుకోవడం, తనకు 500 ఎకరాల భూమి ఉందని స్వయంగా ప్రకటించు కున్నాడు...



కొండా సురేఖపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు



16వ పేజీలో...

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కురవి మండలం బలపాల గ్రామంలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ మెగా మేళాలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు.

# నూరు శాతం ఉత్పత్తి సాధన కోసం ప్రణాళికలు

### సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి



16వ పేజీలో...

భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త భూపాలపల్లి ఏరియాలోని ఈ ఆర్థిక సంవత్సరంలో నూరు శాతం ఉత్పత్తిని సాధించటం కోసం ప్రణాళికలను రూపొందించటం జరుగుతుందని తెలిపారు. మంగళవారం సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ మాసంలో వర్షాల కారణంగా ఉత్పత్తి చేయలేకపోయామని అన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు



2వ పేజీలో...

### మామిడిగూడెం గ్రామంలో ఘటన

గంగారం జులై 01 ప్రభాతవార్త : గంగారం మండలం దుబ్బగూడెం జిపి లోని మామిడిగూడెం గ్రామంలో గుడుంబా తయారిదార్లు రోజు రోజుకు పెరుగుతు విచ్చలవిడిగా గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. గ్రామాలలో చిన్న పెద్దా తేడా లేకుండా గుడుంబాకు బానిసై తమ విలువైన ప్రాణాలను వదిలేస్తున్నారు.

# మాట తెచ్చిన తంటా...

## వరంగల్‌లో టార్గెట్ అయినా కొండా దంపతులు..
## ఇపుడు కొండా దారేటు...
## ఒక పక్క స్వపక్షంలో ప్రతిపక్షం...
## మరోపక్క ప్రతిపక్షానికి స్వరమైన మాట....

హన్మకొండ బ్యూరో జూలై 1, ప్రభాత వార్త : మాట జారితే అది సరిదిద్దుకోవడం చాలా కష్టం అవుతుంది. మామూలు వ్యక్తులు మాట్లాడితే అది వేరే సంగతి. తెలంగాణ రాష్ట్రంలో మంత్రి హోదాలో ఉన్న భర్త ఆశామాసి నాయకుడు కాదు. అతని మాటే శాసనంగా నడిచింది. అలాంటి బలమైన నాయకుడు ఇటీవల తాను తానుగా మాట్లాడిన మాటలు తంటా లు తెచ్చి పెట్టాయి.ఏకంగా గత ఎన్నికల్లో 80 కోట్లు ఖర్చు చేసి గెలిచానని చెప్పుకోవడం, తనకు 500 ఎకరాల భూమి ఉందని స్వయంగా ప్రకటించు కున్నాడు...

### అస్సలు కథ మొదలయింది...

వరంగల్ నుండి కొండా సురేఖ కాంగ్రెస్ నుండి పోటీ చేసి గెలుపొందిన నాటి నుండి స్వపక్షం లో ప్రతిపక్షంగా తయారు అయ్యింది. అదేకాకా ఏకంగా మంత్రి పదవి వరించింది.అప్పటి నుండి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకత్వాన్ని కొండా దంపతులు దూరం పెట్టారని చర్చ నడుస్తుంది. పార్టీ కార్యక్రమం లకు దంపతులు దూరం ఉండడం, కేవలం కొండా వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడం తో స్వపక్షం లోనే తిరుగు బాటు మొదలయింది. రాహుల్ గాంధీ పుట్టిన వేడుక తెచ్చిన తంటా... ఇటీవల రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో కొండా మురళి తీరు తో అస్సలు సమస్య మొదలయింది. ఆయన మాటలు కాంగ్రెస్ వర్గాల్లో నిరసన జ్వాలాలు మొదలయ్యాయి. జిల్లా కాంగ్రెస్ నాయకత్వం అధిష్టానానికి కొండా మురళిపై పిర్యాదు చేశారు. అక్కడితో ఆగకుండా ఆయన పై ఎంక్వరీ వేయడం జరిగింది. ఇదందా ఒక ఎత్తు అయితే ఏకంగా కొండా మురళి భారీగా గాంధీ భవన్ చేరుకొని 6పేజీల ఆత్మ కథ రాసి ఇచ్చాడు. ఇక్కడి వరకు బానే ఉంది. అక్కడితో ఆగా కుండా ప్రెస్ మీటు పెట్టి మరి చెప్పాడు. ...నోరు జారిన తీరు ఏకంగా కొండా సురేఖ ఎన్నికలకు 80కోట్లు ఖర్చు చేసినట్లు, 500ఎకరాల భూమి జాగలు స్వయం ప్రకటన చేశారు. అయన నోరు జారిన తీరు ఇప్పుడు తంటాలు తెప్పించే అవకాశలు ఉన్నాయని అనిపిస్తుంది. ఇప్పటి వరకు స్వపక్షంలో సమస్య ఉండనుకుంటే ఇప్పుడు ఏకంగా ప్రతి పక్షాలకు అయన మాట అస్త్రాలు అయ్యాయి. కొండా పై పిర్యాదుకు బి జె పి, బి ఆర్ ఎస్ కొండా మురళి స్వయంగా మాట్లాడిన విషయంలో బి ఆర్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నాన్నపనేని నరేందర్ ఎన్నికల కమిషన్ కు మంగళ వారం పిర్యాదు చేసాడు.బి జె పి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు నేడు ఎన్నికల కమీషనర్ కు పిర్యాదు చేయనున్నారు. ఒక్క మాట తెచ్చిన తంటా పై జిల్లాలో చర్చ నియంశం అయ్యింది.మాట నోరు జారితే దాని పరిణామలు ఏవిదంగా ఉంటాయోకొండా మురళికి తెలియ రానుండి.



కొండా సురేఖపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నాన్నపనేని నరేందర్

# పేదల పక్షపాతి రేవంత్‌రెడ్డి

*నర్మెట, జూలై 1 ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలపక్షపాతి అని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఆయన మాట్లాడారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన హనుమంతపూర్‌కు చెందిన దండిగ స్వప్నకు 37,500, రాయారావు లక్ష్మీకి అరవై వేల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ ఆర్ల అంజయ్య, జిల్లా మండల నాయకులు వలబోజు శ్రీనివాస్, మంకెన మోహన్ రెడ్డి, కన్నబోయిన రామకృష్ణ, నుసావత్ రామకృష్ణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, ఇరుగు కృష్ణమూర్తి, కాలువ అశోక్, తీగుళ్ల భూపతిరెడ్డి, భూక్య శంకర్, నవీన్, ఎదునూరి సత్తయ్య, హరియా నాయక్ పండుగ అంజయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై దాడులు

## మామిడిగూడెం గ్రామంలో ఘటన

గంగారం జూలై 01 ప్రభాతవార్త : గంగారం మండలం దుబ్బగూడెం జిపి లోని మామిడిగూడెం గ్రామంలో గుడుంబా తయారిదార్లు రోజు రోజుకు పెరుగుతు విచ్చలవిడిగా గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. గ్రామాలలో చిన్న పెద్దా తేడాలేకుండా గుడుంబాకు బానిసై తమ విలువైన ప్రాణాలను వదిలేస్తున్నారు. సోమవారం రాత్రి దుబ్బగూడెం గ్రామానికి చెందిన పోలేబోయిన సుధాకర్ మామిడిగూడెంకు వెళ్లి గూడంబా సేవించి అదే గ్రామ శివారులో పడి మృతి చెందాడు. గతంలో ఇదే తీరులో సువర్ణపాక పాపారావు కూడా గుడుంబాకు బానిసై మృతి చెందాడు. గుడుంబా సేవించి మరణిస్తున్నారని తెలిసి కూడా వారి వ్యాపారం ఆగకుండా మూడు పూలు ఆరు



కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇంతజరిగినా ఎక్సయిజ్ అధికారులు ఈ గ్రామాలవైపు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. గంగారం ఎస్ ఐ రవికుమార్ పలు మార్లు గుడుంబా విక్రయాదర్లను మందలించినా విక్రయదారులు తీరు మార్చుకోకుండా అమాయకుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. గుడంబానే వృత్తిగా మల్చుకొని ముందుకుసాగుతున్నారు. సుధాకర్ మృతిని జీర్ణించుకోలేని దుబ్బగూడెం గ్రామ మహిళలు అందరు ఒక్కటై మామిడిగూడెం లో గూడంబా స్థావరాలపై మూకుమ్మడిగా దాడిచేసి గూడంబా డ్రమ్ములను ధ్వంసం చేస్తుండగా ప్రజలు విస్తురపోయే నిజాలు బయటపడ్డాయి. గుడంబా తయారిలో ప్రాణాంతక అమోనియా, యూరియా, డి ఏ పి, ప్లాస్టిక్ చెప్పులను, ముక్కలు ముక్కలుగా చేసి కరెంట్ హీటర్‌తో మరగబెట్టి గుడుంబా తయారు చేస్తున్నారని వారు తెలిపారు. అధికారులు మామిడిగూడెంను సందర్శించి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే మండల కేంద్రంలో మహిళ సంఘాలతో ధర్నా చేస్తామని వెంటనే అధికారులు ఈ సంఘటనపై స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ధర్నాలు చేస్తామని స్పష్టం చేసారు.

# లేబర్‌కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం

*బచ్చన్నపేట, జూలై 1 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ జులై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె బుక్ లెట్ ను సిఐటియూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ



దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికోద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కావున కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జులై 9న దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు బచ్చన్నపేట మండలం కన్వీనర్ అన్న బోయిన రాజు ఏనుగుల కిష్టయ్య ఎర్ర కనకయ్య, పెంటయ్య, సిద్ధులు,బాపురావు,ఎం.డి ఖాన్ పాషా గుండ రవి లక్ష్మీ కల్పన,మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

*వరంగల్ క్రైం జూలై 1 ప్రభాతవార్త*

భార్య హత్య కేసులో నిందితుడు మైదం కొమురయ్యకు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి పట్టాభి రామారావు మంగళవారం జీవిత ఖైదు విధించారు. మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం డిసెంబర్ నెలలో మడికొండ అమ్మవారిపేటలో నివసిస్తున్న నిందితుడు మైదం కొమురయ్య నిత్యం మద్యం సేవించి తన భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో గోడవలో దాడి చేసే క్రమంలో తన భార్య సంతోషను ఉరి పెట్టి హత్యా చేసాడు. కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేసి నిందితుణ్ణి రిమాండ్ కు పంపారు. ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ నేతృత్వంలో పకడ్బందీ దర్యాప్తు, 16 మంది సాక్షుల వాంగ్మూలాలు, పక్కా ఆధారాలతో నేర నిరూపన చేశారు. వివరాలు పరిశీలించిన సెషన్స్ కోర్టు న్యాయమూర్తి పట్టాభి రామారావు మంగళవారం హన్మకొండ 1,000 జరిమానాతో పాటు జీవిత ఖైదు విధించారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ ప్రకారం శిక్ష పడిన మొదటి కేసు కావడం గమనార్హం. అతీతక్కువ కాలంలో కేసు విచారణ పూర్తి చేసిన ఇన్‌స్పెక్టర్ కిషన్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

# జట్టి రాజేందర్‌కు రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 1 ప్రభాతవార్త :*



తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాకతీయ యూనివర్సిటీ నుండి కీలక భూమిక పోషించిన జట్టి రాజేందర్ కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. దూర విద్యా కేంద్రం మాజీ సంచాలకులు ఆచార్య చింతకాయల దినేష్ కుమార్ పర్యవేక్షణలో "పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్: ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్ ఇన్ తెలంగాణ స్టేట్ "అనే అంశంపై ఆయన సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఆయనకు పిహెచ్‌డీ అందించినట్టు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామానికి చెందిన జట్టి చంద్రకళ -చేరాలు పెద్ద కుమారుడు డాక్టర్ జట్టి రాజేందర్, ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జిగా కొనసాగుతున్నారు. మలిదశ ఉద్యమం నుండి అనేక విద్యార్థి సమస్యలపై పోరాటం చేసి పలుమార్లు అరెస్ట్ అయ్యారు. పిహెచ్‌డీ సాధించిన సందర్భంగా జట్టి రాజేందర్‌ను యూనివర్సిటీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకత్వం అభినందించింది.

# అత్తింటి వేధింపులతోనే వివాహిత ఆత్మహత్య...!




## ఆరుగురుపై కేసు నమోదు చేసిన పోలీసులు

మహాముత్తారం, జూలై 1, ప్రభాతవార్త

భర్త అత్తింటి వారి వేధింపులతో వివాహిత పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన విరాళ ప్రకారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ గుజరీత అలియాస్ లతకు గతంలో రెండు వివాహాలు జరిగాయి మూడో వివాహము 2025 మార్చిలో ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన ఎడ్ల శివతో కుటుంబ సభ్యులు వివాహం జరిపించారు. వివాహం అనంతరం గుజరిత అలియాస్ లత భర్త ఎడ్ల శివ తో కలిసి హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులు మంచిగానే ఉన్న భర్త శివ భార్యపై అనుమానంతో ఇబ్బందులు పెడుతున్నట్టు లత కుటుంబ సభ్యులకు తెలిపింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్య భర్తలకు గొడవలు పెట్టుకోవద్దని నచ్చచెప్పే ప్రయత్నంచేశారు. కొన్ని రోజుల తర్వాత శివ తనభార్యతో కలిసి గొడవలు సద్దుమణిగే వరకు హైదరాబాదులో నివాసం ఉంటున్న ఎడ్ల చిరంజీవి ఇంటి వద్దకు వెళ్లి ఉన్నారు. ఈ క్రమంలో ఎడ్ల చిరంజీవి కూడా గుజరిత అలియాస్ లతను లైంగికంగా ఇబ్బందులు పెట్టడంతో లత ఎవరికి చెప్పకుండా పెగడపల్లిలోని తల్లిగారింటికి వచ్చింది. దీంతో శివ ఎవరికి చెప్పకుండా తల్లిగారింటికి ఎందుకు వెళ్ళావని గత నెల 30న తన అన్న చిరంజీవితోపాటు వారి ఆడపడుచులు బావలు పెగడపల్లికి వచ్చి మాకు ఎందుకు చెప్పకుండా ఇలా ఇంటికి వచ్చావని తీశారు. దీంతో లతా జరిగిన విషయం చిరంజీవి వేదించిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో మా మీద అనవసరంగా ఎన్ని నిందలు వేస్తున్నామని వారు వెనుతిరిగి వెళ్లిపోయారు. మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఆసుపత్రి తీసుకుపోయి చికిత్స చేస్తున్న క్రమంలో మృతి చెందింది. మృతురాలు సోదరుడు వావిళ్ళ ప్రవీణ్ నా సోదరి చనిపోవడానికి శివతోపాటు వారు అక్కలు బావలు అన్న ఎడ్ల చిరంజీవి కారణమని ఆరుగురుపై ఫిర్యాదులు పేర్కొన్నారు. ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహ ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ అయిదవ వార్షికోత్సవ వేడుకలు

## బోనమెత్తిన గౌడ మహిళలు

## అంగరంగ వైభవంగా సాగిన తల్లి వేడుకలు

చిట్యాల, జూలై 1 ప్రభాతవార్త :

గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ, కంఠ మహారాజు దేవాలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని గౌడ కులస్తులందరూ బోనమెత్తి కదం తొక్కారు. గీత కార్మిక కుటుంబాలు రేణుక ఎల్లమ్మకు మహిళలు,భక్తి భావం తో, డబ్బు చప్పుళ్ళు, డీజే పాటలతో గెంతులేశారు. దేవాలయం చుట్టూ ప్రదక్షి ణలు చేస్తూ నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు, తమ కుటుంబాలు పిల్లా పాపలతో ఆరోగ్యంగా ఉండేలా, చల్లగా చూడాలను దేవతలను వేడుకున్నారు. గౌడ కులస్తులతో తాటి వనం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు పెరమాండ్ల రాజు, సభ్యులు గుర్రపు రాజేందర్, ఆముదాలపల్లి శ్రీనివాస్, బుర్ర నరేష్, బుర్ర రాజుకుమార్, కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల బంద్ పిలుపును విజయవంతం చేయాలి

నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జులై 2, 3, 4 తేదీలలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ పిలుపును విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అంతేగాక డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థుల పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందువల్ల ఫీజు కట్టలేక పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు ఈ రోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ కమిటీ సభ్యులు శ్రీను, అజిత్, రాము, వంశీ, రాజు, కళ్యాణ్, పావని, మౌనిక, కళ్యాణి, రాణి చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

పర్వతగిరి, జులై 1, ప్రభాతవార్త



ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎంఆర్‌పిఎస్ పర్వతగిరి మండల ఇంచార్జి గోలి సుధాకర్ అన్నారు. మంగళవారం ఎంఆర్‌పిఎస్ సమావేశం బర్ల యాకయ్యమాదిగ అధ్యక్షతన నిర్వహించగా దీనికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా నాయకులు పర్వతగిరి మండల ఇంచార్జి గోలి సుధాకర్‌మాదిగ హాజరై మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తి చేసుకొని 31వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జులై 7న ఘనంగా ప్రతి గ్రామ గ్రామాన ఎంఆర్పిఎస్ జెండాలు ఎగురవేయాలని, మందకృష్ణ జన్మదినం ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మయ్య, ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి బొట్ల కనకరాజు, బొట్ల కిష్టయ్య, బరిగెల వెంకన్న, హర్షం దర్గాస్వామి, రాములు, బొట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్

మహాముత్తారం, జులై 1, ప్రభాతవార్త




గత ప్రభుత్వంలోనే అమలులోకి రావలసిన పి.ఆర్.సి, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించడం, బకాయి పడ్డ బిల్స్ ను వెంట వెంటనే ఇవ్వడం వగైరా సమస్యలు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా పెండింగ్ లోనే ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అశోక్, ఏ.తిరుపతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం డిటిఎఫ్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అశోక్ ఏ. తిరుపతిలో మాట్లాడుతూ..గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ అపసవ్య దోరణలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ లోకం అనేక పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాల ఫలితంగానే నేటి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15!! బడ్జెట్ కేటాయింపు అధికారంలోకి రాగానే పిఆర్సి అమలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పెండింగ్ బిల్స్ క్లియర్ చేయడం లాంటి వాటిని పేర్కొనడం జరిగిందని కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచినప్పటికీ అమల్లోకి రాలేదని పేర్కొన్నారు. మరొకవైపు కేంద్ర ప్రభుత్వం ఎంఈపి 2020 విధానాన్ని మన రాష్ట్రంలో అమలులోకి తీసుకొస్తుందని ఇది పూర్తిగా ప్రైవేటీకరణను పెంచే విధంగా ఉంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేస్తూ శాస్త్రీయ ఆలోచనలను తగ్గించే విధంగా ఉంటుందని కాబట్టి వెంటనే 2020 ని రద్దు చేసి శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించే విధంగా ఉండే విద్యా విధానాన్ని తీసుకురావాలన్నారు. కావున తక్షణమే ఎన్ఈపి 2020ని మన రాష్ట్రంలో అమలులోకి రాకుండా ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వీరేశం, వీరన్న, ప్రభాకర్ తోపాటు రాష్ట్ర కౌన్సిలర్స్ సుదర్శనం, రమణారెడ్డి, లక్ష్మణ్ నాయక్, సుదర్శన్, రవీందర్ రెడ్డి లు మరియు మండల ప్రధాన బాధ్యులు రాంసింగ్, విజయ్ కుమార్, మధు, సారంగపాణి, సంపత్, శ్రీనివాస్, రాజేశం, మెహరాజ్, చంద్రశేఖర్, అపర్ణ, గోవర్ధన్, శ్రీనివాస్, సిరాజుద్దీన్, మహేష్, ఆడిట్ కమిటీ సభ్యులు జయప్రకాష్ తదితరులు

# పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

పర్వతగిరి, జులై 1, ప్రభాతవార్త

వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలే ప్రమాదం ఉన్నందున పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో పారిశుద్ధ పనులు, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, వనమహోత్సవం, నర్సరీలపైన సమీక్ష సమావేశాన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పారిశుద్ధన పనులు చేపట్టాలని, అంటువ్యాదులు, సీజనల్ వ్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు అయిన లబ్ధిదారులు అందరు కూడా పనులు మొదలుపెట్టేలా చూడాలని, బేస్ మెంట్ నిర్మాణం తర్వితగతిన పూర్తి అయ్యేలా చేడాలపి ఆదేశించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వివరాలు జులై 10లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో గుంతలు తవ్వి సిద్దంగా ఉండా లని సూచిం చారు. ఎంపివో శేషు, ఏపీ వో సుశీల్ కుమార్, ఈసీ రాజు, ఉపాధి హామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I TRIVENI COMPLEX, ABIDS,HYDERABAD**

**S.A. NO. 194 OF 2025**

**Between:**
**1) Pillalamarri Sridhar 2) Nagavelli Praveen Kumar 3) Smt. Mudigonda Vani @ M. Vani Venkat 4) Bura Murthy Kiran 5)Smt. Chakilam Vandana ....Applicants** And **1) INDIAN OVERSEAS BANK**, Hanamkonda Branch R/o. 2-5-614, D-Mart beside lane, Subedari, Hanamkonda Rep by its Authorized Officer 2) Mr. Gande Sreenivas 3) Mr. Siva Ramesh Kumar 4) Telangana Grameena Vikas Bank .... **Respondents**

**NOTICE**

To, **Mr. Gande Sreenivas**, S/o. Sri Sankaraiah Aged about 48 years, Gender: Male H.No. 8-11-60, Pinna Vari Street, Warangal. Take notice that the Applicants herein have filed the above SA challenging the measures initiated by the Respondent No.1 under the SARFAESI Act., and Rules 2002. After hearing the submission made by the counsel for the Applicants, the Hon'ble Tribunal was pleased to directed the Applicants to take notice on Respondent No.2 through the paper publication and post the matter on 16.07.2025 for his appearance at 11.00A.M., before the Debts Recovery Tribunal-I at 3rd Floor, Triveni Complex, Abids, Hyderabad, either in person or through his advocate or authorized agent to show cause as to why the relief prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.

Date : 26.06.2025
Place: Hyderabad

**B. Sreenivasa Reddy**
Advocate, Counsel for the Applicant



**PUBLIC NOTICE**

General public are hereby informed that my client Sri SAHAS SALGUTI S/o. Late S. Ajender Reddy, Aged 29 years, Occ: Student R/o. Flat No. D-304, Aditya Elite, H.No.6-3-1119, B.S.Maktha, Somajiguda, Hyderabad, Telangana is the owner and possessor of Plot bearing No.319 in Survey No.307/Part, admeasuring 567.00 Sq. Mtrs., situated at "Manasa Hills " BUDVEL VILLAGE, Rajendranagar Mandal, having purchased the same from **Sri Mareddy Krishna Reddy** vide document No.1144/2023 dated 03-02-2023. That my client states that his Vendor's vendor Viz, Smt. **N. Premika** W/o. Baddam Dharmender Reddy during the year 2017 lodged a police complaint at Hanumakonda P.S. regarding loss of her document pertaining to the above-mentioned property and the said Police issued non traceable certificate to that effect. That by this notice if anybody have any claims, right or title against the said property may approach the undersigned within 10 days from the date of this publication failing which it will be deemed that there are no mortgages, leins, court cases, etc and my client shall sell/mortgage/alienate the property free from Encumbrances. Public are once again cautioned by this publication and it is hereby requested that if anybody has found or is in possession or custody of the said document No.6183/2003, dated 28-08-2003 on the file of SRO, Rajendranagar may approach my client and handover the same at his above mentioned address or at my office below mentioned.

**Sd/- Hari Krishna Dornala**
**Advocate**
Flat No.301, Shankar Nilayam,
Road No.1, Haripuri Colony,
Kothapet, Hyderabad-102
**Cell No. 98663 27820.**

కాటారం వార్త

# ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

**పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ మోనిక**

**ఎంజెపిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**

కాటారం, జూలై 1, ప్రభాతవార్త

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ఎంజేపీ బాయ్స్ హాస్టల్ లో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి సూచనలు, మందులు పంపిణీ చేశారు. పిల్లలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత అవసరమన్నారు. పరిసరాల పరిశుభ్రత ఉన్నప్పుడు ఆరోగ్యంగా ఉంటారని అలాగే పౌష్టిక ఆహారము తినాలని, యోగా




చేయడంతో పాటు క్రీడలు ఆడాలి అని తెలియజేశారు. అల్పాహారానికి ముందుగా, భోజనం ముందుగా, భోజనం తర్వాత కూడా తప్పకుండా హ్యాండ్ వాషింగ్ చేతులు పరిశుభ్ర పరుచుకున్న తర్వాతేనే అల్పాహారాన్ని కానీ భోజనాన్ని గాని చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరం అని, హ్యాండ్ వాషింగ్ మీద వ్యక్తిగత పరిశుభ్రత మీద పూర్తిగా అవగాహన కల్పించారు. వంటశాలను, శానిటేషన్ పరిసరాలను చూసి వారికి తగిన సూచనలు ఇచ్చారు. వండిన వంట పాత్రలపై ఎప్పుడు మూతలు పెట్టి ఉంచాలని, పిల్లలకు ఆహారం ఎప్పుడు వేడిగా వడ్డించాలని తెలియజేశారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి ఏ.స్వామి, హెల్త్ అసిస్టెంట్ టీ సమ్మయ్య, ఏఎన్ ఎం జే శ్యామల, ఆశా కార్యకర్తలు స్వరూప రాణి, లత, ఎంజేపి హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

కాటారం, జూలై 1, ప్రభాతవార్త



డాక్టర్స్ డే ను పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మోనికను కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో పిల్లి వీరస్వామిలతో పాటు పంచాయతీ కార్యదర్శులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

## ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిబిరం

**అంకుషాపూర్ లో జన సురక్ష ప్రచార కార్యక్రమం**

కాటారం, జూలై 1, ప్రభాతవార్త



జూలై 1 నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకు జరుగనున్న జనసురక్షా ప్రచార కార్యక్రమం భారత ప్రభుత్వం సూచనల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిబిరం నిర్వహించబడినట్లు ఎల్డిఎం తిరుపతి తెలిపారు. మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - కాటారం శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో ఎల్డిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రధానమంత్రి జనధన్ యోజన (పీఎంజేడీవై), ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ( పిఎంఎస్ బివై ), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనా (పీఎంజేజే బివై ), అటల్ పెన్షన్ యోజన ( ఏపీవై ), అలాగే కేవైసీ పునరిద్ధరణ నూతన నమోదులు మరియు పునర్నవీకరణలను చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఈ ప్రధాన ఆర్థిక సామాజిక భద్రతా పథకాల పరిధిని 100!! పూర్తి చేయడమే ప్రధాన లక్ష ్యంగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్, అంకుషాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



కాళేశ్వరం, జూలై 1, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ రుద్రారపు రామచంద్రం ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు అధ్యక్షులుగా లేతకరి అవినాష్, గౌరవ అధ్యక్షులుగా బెల్లంపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా లేతకరి మహేందర్, ఉపాధ్యక్షులుగా చకినారపు రాజు, ప్రచార కార్యదర్శి మహేష్, లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ ఆదేశాల మేరకు గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు జూలై 7న ప్రతి గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగాలని అన్నారు నూతన నిర్మాణం ద్వారా మాదిగ హక్కుల కోసం ఉద్యమంలా సిద్ధం కావాలని అన్నారు. లేతకరి రాజయ్య, లేతకరి రాజబాబు, శ్రీనివాస్

## రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్రావు ఎంపిక పట్ల హర్షం

**జిల్లా కౌన్సిలర్ బొమ్మన భాస్కర్ రెడ్డి**

కాటారం, జూలై 1, ప్రభాతవార్త



రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా రాంచంద్రరావు ఎంపికపై బీజేపీ జిల్లా కౌన్సిలర్ బొమ్మన భాస్కర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ రామచంద్ర రావుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..వివాద రహితుడు, సౌమ్యుడిగా పేరున్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండి ఏబీవీపీ సంఘ పరివార్ క్షేత్రాలలో జాతీయవాదిగా పనిచేశారని, పార్టీ శ్రేణులు వారి నాయకత్వంలో ముందుకెళ్లారని ఆశిస్తున్నారని అన్నారు . రామచంద్ర రావు నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో కాషాయ జండా రెపరెపలాడడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కాళేశ్వరం ఎస్సై2 భగవత్**

కాళేశ్వరం, జూలై 1, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాళేశ్వరం ఎస్సై 2 భగవత్ అన్నారు. మంగళవారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై 2 భగవత్ మాట్లాడుతూ..రోజురోజుకు సైబర్ నేరగాళ్లు అనేక టెక్నాలజీలను అవలంబిస్తూ అమాయకపు ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ ద్వారా వారి యొక్క ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలు, పాస్వర్డు తెలియజేయరాదని, అట్టి వాటిని గోప్యంగా ఉంచుకొని సైబర్ నేరాల భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇట్టి విషయం మీకే కాకుండా మీ ఇంటి పరిధిలో, మీ ఇంటి సమీపంలోని వారికి కూడా అవగాహన కల్పించి వారు కూడా సైబర్ నేరాల భారిన పడకుండా చూసుకోవాలని తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ పుట్ట మధు ఆరోపణలు అర్థరహితం

**దళితుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్న పుట్ట మధు**

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్**

కాటారం, జూలై 1, ప్రభాతవార్త

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దళితుల పట్ల చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నారని కాటారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో తెలిపారు. మంథని నియోజకవర్గంలో పుట్ట మధు తన ఉనికిని కోల్పోవడంతో హైదరాబాద్ కి వెళ్ళి ప్రెస్ మీట్ పెట్టాల్సి వచ్చిందని తెలిపారు. ఈ ప్రాంతం లో జరిగిన హత్యలు రౌడీ రాజకీయం పుట్టమధు ఎమ్మెల్యేగా, తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరగాయని తెలియజేశారు. దళితులపై కపట ప్రేమ నటిస్తూ దళితులనే హతమార్చిన ఘనత పుట్ట మధుకే దక్కుతుందని తను దళితుల పక్షాన ఉన్నానంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తారని, వారికి ఏ సమస్య వచ్చిన క్షణంలో పరిష్కారానికి కృషి చేస్తారని, ఈ ప్రాంత అభివృద్ధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఆ పనులు చేస్తున్న వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అని అన్నారు. మండల స్థాయిలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కూడా పూర్తి అవగాహన లేకుండా తమ నాయకుడు ఏం మాట్లాడిన వత్తాసు పలుకుతూ వ్యక్తిగతంగా మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఇట్టి వ్యాఖ్యలు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పసుల మొగిలి, ఒడిపిలవంచ మాజీ సర్పంచ్ కోడి రవి కుమార్, బోడ నరేష్, మేడిపల్లి కిరణ్, బీరెల్లి మహేష్, గడవేని దేవేందర్ యాదవ్, బొడ్డు రాజశేఖర్, జాడి రాజేష్, మంత్రి నరేష్, గోనె మహేష్, సమ్మయ్య, సంపత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పైప్ లైన్ లికేజీకి మరమత్తులు చేపించిన మాజీ ఎంపీపీ సమ్మయ్య, చీమల రాజు

కాటారం, జూలై 1, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ముందు మిషన్ భగీరథ పైప్ లైన్ లికేజ్ వలన నీరు వృధాగా పోతుంది. దీనివలన ప్రజలు అనేక అవస్థలకు గురవుతున్నారు. సమస్యను ప్రజలు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీమల రాజు దృష్టికి తీసుకెళ్లడంతో, వృధాగా పోతున్న



మంచి నీటి ప్రాంతాన్ని పరిశీలించి, రిస్టోర్ పనులను చేపట్టి పూర్తి చేసారు. సమస్యను వెంటనే పరిష్కారం అయ్యేందుకు కృషిచేసిన మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మరియు చీమల రాజును గ్రామప్రజలు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్, బిరెల్లి మహేష్, దొంగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకై పోటీలు పడండి

ప్రభాతవార్త సుబేదారి:

సమాజంలోని అవసరార్థులను ఆదుకునేందుకే వుయ్ సర్వ్! నినాదంతో అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ ఇతర స్వచ్ఛంద సంస్థలకు మార్గదర్శకంగా నిడుస్తుందని 320 జిల్లా నూతన గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. లయన్స్ సేవా ప్రపంచానికి యువతరం ఆసక్తిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. హనుమకొండ శాయంపేటలోని లయన్స్ భవన్ లో సోమవారం రాత్రి నేత్రపర్వంగా జరిగిన థౌజండ్ పిల్లర్స్ క్లబ్ 27వ ఇన్స్టాలేషన్ వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. క్లబ్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత 2025 2026 లయనిస్టిక్ సంవత్సరానికి క్లబ్ అధ్యక్షుడిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత లయన్ పరికిపండ్ల వేణు, ప్రధాన కార్యదర్శిగా వైద్యం రాజగోపాల్, కోశాధికారిగా సామల అన్వేష్, ఇతర కార్యవర్గంచే మల్టిపుల్ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. . ఎస్ వి డి జి పుట్ట హరి కిషన్ రెడ్డిలు, పి డి జి లు ముచ్చ



రాజిరెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, కన్నా పరశురాములు, డి సి ఎస్ హబీబ్, సిహెచ్ రఘునాథరెడ్డి, జె.రాజిరెడ్డి, పొన్నాల సంయుక్త, ఉష మార్త, కటంగూరి రాంగోపాల్ రెడ్డి లతో పాటు ప్రొఫెసర్ దయాకర్ రావు, పాము శ్రీనివాస్, అంజిరెడ్డి, గుజ్జారి రమేష్ , దడిగల రమేష్, చంద్రశేఖర్, డాక్టర్ శివుడు, రణధీర్ రెడ్డి, చిర్రా ఉపేందర్, వెంకటేశ్వర్లు, రవికుమార్, మార్క వేణుగోపాల్, తదితర అనేక మంది లయన్ నాయకులు పాల్గొన్నారు. పెండెం వేణుమాధవ్, తిరునగరి నరేందర్ లు మాస్టర్ ఆఫ్ సెర్మనీ గా వ్యవహరించారు.




## హరిణి రామ్ ప్రసాద్ కి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఘన నివాళి

జూలై 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:గుండెపోటుతో మృతిచెందిన వీడియో జర్నలిస్ట్ హరిణి రామ్ ప్రసాద్ మృతదేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో పూలమాలలు వేసి ఘనంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు, వివిధ యూనియన్ల, నేతలు జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు.గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున 25 వేల రూపాయల తక్షణ సాయం అందజేశారు. నిన్న గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు హరిణి రామ్ ప్రసాద్ మృతదేహానికి మంగళవారం ఉదయం ఎంజీఎం ఆస్పత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు తరలించారు. క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు రామ్ ప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేముల రాజేశ్వర్ రావు, పొగాకుల అశోక్, బూరం ప్రశాంత్, దొంతు నవీన్, తిరుపతి, రాజు, వేణు,కిషోర్, వీడియో జర్నలిస్టులు తిరుమల్,రామ్ చందర్, సుధీర్, రామరాజు,ప్రదీప్, వాజీద్,రాజు, వంశీ,సుధాకర్, రాజ్ కుమార్, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్,ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, ఈసీ మెంబర్లు ఎండీ నయీంపాషా, అంజనేయులు, దిలీప్ తదితరులు రామ్ ప్రసాద్ అమర్ రహే అని నినాదాలు చేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.

## ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను మెరుగుపరచాలి

జూలై 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో డీఈవో ఆఫీస్ లో సూపరిడెంట్ కి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహించిందని తెలిపారు . తక్షణం జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక



వసతులు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్, రేవంత్, మోక్షి త్, జ్ఞానేశ్వర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు 'నారపరాజు' కు మాజీ ఎమ్మెల్యేల సన్మానం

జూలై 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షులుగా,మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవం ఎన్నికన సందర్భంగా వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్ లు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నారపరాజు రామచందర్ రావు మంగళవారం పూర్వ అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నుండి పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా కన్నులపండువగా, కార్యకర్తలు నూతన ఉత్సాహంతో నిర్వహించిన ఈ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి వరంగల్ జిల్లా తరుపున వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్ లు హాజరై ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వన్నాల మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు నేతృత్వంలో 2029 లో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నారపరాజు రామచందర్ రావు ఎమర్జెన్సీ సమయంలో పికెట్ కేంద్రీయ విద్యాలయంలో పాఠశాల విద్య, రైల్వే డిగ్రీ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ చదువుతున్న రోజుల్లో విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి వచ్చి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కు వరుసగా మూడు సంవత్సరాలు స్టూడెంట్స్ యూనియన్



అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు వన్నాల శ్రీరాములు తెలిపారు. రామచందర్ రావు ఉస్మానియా యూనివర్సిటీలో లా కళాశాల స్టూడెంట్ యూనియన్ కార్యదర్శిగా,భారతీయ జనతా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారని వన్నాల వివరించారు. భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు దమ్మి అధ్యక్షులు అని తప్పుడు ప్రచారం సృష్టించారని వన్నాల ఖండించారు. రామచందర్ రావు నిబద్ధత కలిగిన కరుడుగట్టిన బీజేపీ క్రియాశీలక నాయకుడని వన్నాల పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాలను, భావజాలాన్ని పూర్తిగా క్రమశిక్షణతో ముందుకు నడిపించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తాడని బలమైన నమ్మకం ఏర్పడిందని వన్నాల ఆశాభావం వ్యక్తం చేశారు. రామచందర్ రావు నియమాకంపై సోషల్ మీడియా చక్కర్లు కొడుతుంది.

## డిఎస్ఎ రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు

జూలై 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉన్నత విద్యా మండలి మసబ్ ట్యాంక్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం పోలీసులు అరెస్ట్ చేసి అబిడ్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ డిఎస్ఎ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మరియు రాష్ట్ర కో కన్వీనర్ మున్న గణేష్ ని అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. . విద్యార్థి సంఘ నాయకులను అరెస్ట్ చేస్తే నియంత కెసిఆర్ కు పట్టినగతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ నాయకులు శరత్, సంజయ్, శ్రీరామ్, అభిషేక్, చందన, ప్రవలిక, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బాట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

.శాయంపేట, జులై 1, (ప్రభాతవార్త)

మూడు తరాలుగా రైతులు వ్యవసాయం కోసం వెళ్ళు పానాది బాటను ధ్వంసం చేసిన ఘటన శాయంపేట మండలం రాజుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధ్యత రైతులు తెలిపిన వివరాల ప్రకారం... రాజుపల్లి గ్రామం నుండి మల్లంపల్లి కి వెళ్ళే (బి.టి) రోడ్డును ఆనుకొని మర్రిగడ్డకు పోవు మూడు తరాల పనాది బాట ఉంది. అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ పానాది బాటకు మొరం పోసి,కల్వర్టు నుండి నీళ్లు వెళ్ళుటకు సిమెంట్ మోరీల మరమ్మతులు చేయించగా అదే గ్రామానికి చెందిన పక్క రైతు గొలుసుల దేవేందర్ అను వ్యక్తి ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఏండ్ల తరబడిగా తాత తండ్రుల కాలం నుండి ఇదే బాట గుండ వెళ్లి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నామని వాపోయారు. దాదాపుగా 30 మంది రైతు కుటుంబాలకు సుమారు 120 ఎకరాల సాగు భూమి ఉందని పేర్కొన్నారు.ఈ విషయం పై శాయంపేట పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ ఘటన స్థలానికి మంగళవారం స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ చేరుకొని బాధిత రైతులతో మాట్లాడి... ధ్వంసం చేసిన పురాతనమైన పానాది బాటను పరిశీలించారు. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు గొలుసుల దేవేందర్, మామిడి శివలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ఈటీవీ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు

జూలై 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

01 07 2025 న మంగళవారం ఆర్టిసి వరంగల్ రీజన్ మేనేజర్ కార్యాలయంలో ఈనాడు ఈటీవీ ఛాంపియన్షిప్ లో భాగంగా చెస్ పోటీలు టిజిఎస్ ఆర్టీసీ లో పనిచేయుచున్న సిబ్బందికి ఈనాడు గ్రూప్ వారు నిర్వహించారు. సిబ్బందిలో మానసిక ప్రశాంతతకు మనోవికాసానికి వారిలో ఉన్నటువంటి పోటీ తత్వం పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రీజనల్ మేనేజర్ అధ్యక్షతన పోటీలు నిర్వహించడం జరిగింది. మొత్తం 18 మంది ఉద్యోగులు ఈ పోటీలో పాల్గొనగా ప్రతిభ కనబరిచిన సిబ్బందిలో మొదటి బహుమతి ఎస్. సురేందర్ అకౌంటెంట్ కి రాగా, రెండోవ బహుమతి ఎండి అజీజ్ సిస్టం సూపర్వైజర్ కి వచ్చింది. ఈ బహుమతులను రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇందులో ఈనాడు, ఈటీవీ బృందం తో పాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, ఏవో రవీందర్, పిఓ డి. సైదులు, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, ఎం ఎఫ్ గోపాల్ రెడ్డి లతోపాటు ఆర్ ఎం ఆఫీస్ సిబ్బంది సి.హెచ్. దామోదర్, వీ. రమేష్, నరసయ్య, వినీల్ కుమార్, భాస్కర్, గోపాల్, శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, పవన్, జెపి రావు, డీకే రెడ్డి, వీరేష్, మంజుల, ఆఫీజ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు ప్రయాణికులకు తిరిగి అప్పజెప్పిన ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది

జూలై 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ బస్టాండ్ లో మంగళవారం సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు ప్రయాణికులకు తిరిగి వారికి సెక్యూరిటీ సిబ్బంది సెల్ఫోన్లను అప్పగించారు. ములుగు పాయింట్ వద్ద ఒకరు, నర్సంపేట పాయింట్ వద్ద ఒకరు తమ సెల్ ఫోను పోగొట్టుకొనగా ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది గమనించి ఆ సెల్ ఫోన్ నెంబర్లు జాగ్రత్త చేసి వారి నెంబర్లు ఫోన్ రావడంతో వారి ఆధార్ కార్డు ఆధారంగా తిరిగి వారికి అప్పగించడం జరిగింది. తిరిగి వారి సెల్ ఫోన్ లను అప్పగించిన ఆర్టీసీ సిబ్బందిని నిజాయితీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ భాసాని రవి, బస్టాండ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నారాయణ, సెక్యూరిటీ కానిస్టేబుల్ భాగ్యలక్ష్మి ట్రాఫిక్ గైడ్ నర్సింహులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్11 లో భాగంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 తేదీ నుండి 31 వ తేదీ వరకు నెలరోజులు ఈ ఆపరేషన్ ముస్కాన్11 నిర్వహించడం జరుగు తుందని, ఈ నెల రోజులు పోలీసు శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సంక్షేమ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న బాల కార్మికులను, గుర్తించి బాలలను రక్షించాలని, బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు జిల్లాలోని వివిధ రిస్క్ ఏరియాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న బాలలను రెస్కి చేయాలని సూచించారు. విద్యాశాఖ ద్వారా గుర్తించబడిన బడి బయట ఉన్నటువంటి బాలలను గుర్తించి వారిని తక్షణమే పాఠశాలల్లో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు బాలల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు గుర్తించబడిన హాట్స్పాట్లను సందర్శించి, బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లాలో గర్భిణీ స్త్రీలందరూ హాస్పటల్లోనే ప్రసవం అయ్యేలాగా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రసవమైన ప్రతి



శిశువును అందరు అధికారులు సమన్వయంతో పర్యవేకించాలని జిల్లాలో ఎలాంటి బాలల అమ్మకానికి అక్రమ దత్తతకి తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినమైన చర్యలు తక్కువ. రవీందర్, డిఎస్పి ములుగు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలో రెండు సబ్ డివిజన్లో వారీగా రెస్క్యూ టీమ్లను ఏర్పాటు చేశామని, ఆ రేస్కి టీములలో పోలీసు చైల్డ్ వెల్ఫేర్ కార్మిక శాఖ ఇతర అధికారులు ప్రతిరోజు రెస్క్యూలో పాల్గొంటారని అన్నారు. 14 సం.ల లోపు పిల్లలు ఏ పనిలో ఉన్నా, అలాగే 1518 సం.ల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనిలో ఉన్నట్లయితే తప్పనిసరిగా వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి తులా రవి మాట్లాడుతూ రెస్కి చేసిన ప్రతి బాలబాలికలను తక్షణమే వారి అవసరాలను బట్టి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు ఆయా బాలలను వసతి గృహాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఇటుకబట్టీలు, భవన నిర్మాణ రంగం, ఇతర వ్యవసాయ కార్యకలాపాల్లో బాలలు పనిచేయడానికి అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్మాట్లాడుతూ ములుగు జిల్లాలో గతంలో ప్రత్యేక ఆపరేషన్ లో భాగంగా సంరక్షించిన పిల్లల వివరాలను వివరించారు. రెస్క్యూటీలో పాల్గొనే అధికారులు వివిధ మండలాలలో ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రెస్క్యూ చేసిన బాలలను పునరావాస కేంద్రాలకు తరలించడం, బాలల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఏ హెచ్ టి యు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ములుగు ఏటూరు నాగారం సబ్ డివిజనల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు కానిస్టేబుల్ లు, జిల్లా బాలల ప్రదర్శన విభాగం సిబ్బంది, సి. హెచ్. ఎల్ కోఆర్డినేటర్ నరేష్, చైల్డ్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరిన ఎన్డీఆర్ఎఫ్ బృందం

**గతంలో జరిగిన విషయాలను వివరించి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలనీ, గోదావరినది, జంపన్న వాగు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) ను కోరారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) జిల్లా కు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు, గోదావరి నది, జంపన్నవాగుల నీటి ప్రవాహంతో గతంలో జరిగిన సంఘటనల గురించి (ఎన్డీఆర్ఎఫ్) బృందంనకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ10 వ బెటాలియన్, విజయవాడ కమాండెంట్ ప్రసన్న కుమార్ ఆదేశాల ప్రకారం ఆర్ ఆర్ సి హైదరాబాద్ నుండి ఇన్స్పెక్టర్ ముకేష్ కుమార్ కమాండర్, ఏ ఎస్ ఐ సుధీర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్ తో 28 మంది సభ్యులుకలిగిన బృందం జూలై, ఆగస్టు,



సెప్టెంబర్ మూడు మాసాల వర్షకాలం ముగిసే వరకు జిల్లాలో ఉంటుందని అన్నారు. గోదావరి నది, జంపన్న వాగు పరిసర ప్రాంతాలు ఊరటం, నార్లాపూర్, మేడారం నీటి ప్రవాహ ప్రాంతాలను పరిశీలించి, అకాల వర్షం, విపత్తుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్డీఆర్ఎఫ్ బృందం ను కోరారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం నకు కావలసిన అన్ని ఏర్పాట్లను సమకూర్చాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి కి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ రాజ్, కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకులు శివకుమార్, ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు నాయక్ కుమారుడు మరణించగా విషయం తెలుసుకొని



మంగళవారం వారి కుటుంబాన్ని జిల్లా బారాస అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చిన్నతనంలోనే తన సంతానాన్ని పోగొట్టుకోవడం దురదృష్టకరమని, ఇటువంటి సమయంలోనే మనోధైర్యంగా ఉండాలని రాజు నాయక్, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్, యువజన విభాగం ములుగు జిల్లా అధ్యక్షులు కోయిల మహేష్, మాజీ సర్పంచులు భాషవేణి జ్ఞానేందర్, గట్టు కుమార్, సామర్ల మొగిలి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్, వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, సీనియర్ నాయకులు భద్రయ్య, గణేష్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే త్వరలో కోల్కొని ప్రజాక్షేత్రంలోకి రావాలి**

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**ఏనుగు రాకేష్ రెడ్డి నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న**

**ములుగు, జూలై 1, ప్రభాతవార్త :** పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న .ఇటీవలే కాలుకు శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాదులోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ



శాసనసభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. వారితోపాటు బి ఆర్ ఎస్ నాయకులు పురుషోత్తం , రాజ్ కుమార్ , వినయ్ , రమేష్ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఉద్యాన పంటలు,ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు.

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*



ఉద్యాన శాఖ, కె.ఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారి అనుబంధంతో నార్లాపూర్ గ్రామము, తాడ్వాయి మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం, సబ్సిడీ వివరాల గురించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి. సంజీవరావు మంగళవారం రైతులకు క్లుప్తంగా వివరించారు. ఒక మనిషి ప్రతిరోజు జీవించడానికి ఫామ్ ఆయిల్ తోడ్పడుతుందని రాష్ట్రంలో మనం వాడుకోవడానికి సరిపడా నూనె ఉత్పత్తి లేదన్నారు. భారతదేశంలో 97 లక్షల టన్నుల పామ్ ఆయిల్ ఉత్పత్తి కాగా 259 లక్షల టన్నుల వినియోగం ఉంటుందనీ, కావున 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాబట్టి ఇతర దేశాల నుండి నూనె దిగుమతి చేసుకుంటున్నామని ,ఆ దిగుమతి తగ్గించి మన రైతులు ఆయిల్ ఫామ్ పంటలు పండించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఎక్కువ ఆదాయం పొందడానికి ఆయిల్ ఫామ్ పంట చాలా మంచిదని వివరించారు. అదేవిధంగా రైతులు పండ్లు, కూరగాయలు, సాగుచేసి ఎక్కువ లాభాలు పొందాలని ప్రభుత్వం నుండి అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఉద్యాన అధికారి జే శ్రీకాంత్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అనిరుద్, ఏఈఓ రాజకుమార్, రైతులు పాల్గొన్నారు.

## రాళ్ల వాగు వంతెన పనులు వేగవంతం చేయాలి

**సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:** వెంకటాపురం మండల పరిధిలోగల ఏదిర గ్రామపంచాయతీలోని యాకన్న గూడెం సమీపంలోని రాళ్ల వాగు వంతెన కూలిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణం నరకయాతనగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు ఏదైనా పనిమీద చర్ల నుండి భద్రాచలంలోని హాస్టళ్లకు విద్యార్థులు తీసుకొని తల్లి దండ్రులు వెళ్లాలంటే అనేక ఇక్కట్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితి



నెలకొంది. ఒక మాదిరి వర్షాలకు ఈవిధంగా ఉంటే ఇక ముందు ముందు భారీ వర్షాలు పడితే ఏ విధంగా ఉంటుందో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా గోదావరి వరదలు వస్తే పరిస్థితి దారుణంగా ఉంటుందని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది. ప్రజల ఇక్కట్లు గుర్తించి భద్రాచలం శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగతిన సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. అధికారులు ఎమ్మెల్యేలు చూస్తూ ఉండడం వలన ప్రజల భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను అప్రమత్త చేయకపోతే రెండు మండలాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటారని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, మంత్రి సీతక్క దృష్టికి తీసుకొని వెళ్లి అధిక నిధులు మంజూరు చేయించుకొని పనులు త్వరగతిన పూర్తి చేయాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు ప్రకటనలో కోరారు.

# కోడలు కొడుకు పరువు తీస్తున్నారు

**కొడుక్కి వైద్యం చేయించి అప్పుల పాలయ్యం.**
**చేయని తప్పుకి మమ్ములను రోడ్డు కీడుస్తున్నారు**
**తప్పు చేస్తే అధికారులు శిక్షి ంచండి.**
**కోరుకోప్పుల పిచ్చయ్య కుటుంబ సభ్యులు.**



**మంగపేట జూలై౦l, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన మాకోడలు కోరుకొప్పుల రాణి, కోరుకొప్పుల శాలినీలు మా కుటుంబం మీద లేని పోనీ ఆరోపణలు చేశారని వాటిలో ఎలాంటి వాస్తవం లేదని కొడుకు వైద్యానికి డబ్బులు కట్టి మేమే అప్పుల పాలయ్యామని నిజానికి జరిగిన విషయం ఏమిటంటే కోరుకొప్పుల పిచ్చయ్య కమలాపురం నాకు 5గురు కుమారులు ఒకరు చనిపోగా మిగిలిన నలుగురు వ్యక్తుల్లో మా వదిన మరదలు చేత ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజు నరేష్ లు మా యొక్క పెద్ద అన్నయ్య కోరు కొప్పుల సత్యం కమలాపురం గ్రామంలో కేబుల్ టీవీ డిష్ లో పనిచేసే వాడు. ఈ క్రమంలో మే 2021న అకస్మాత్తుగా పక్షవాతం వచ్చి పడి పోయినాడు. కాగా హన్మకొండలోని అమృత హాస్పిటల్ కి తీసుకు వెళ్ళాము. డాక్టర్ బ్రతకడం కష్టమని 50:50 చాన్స్ అని అన్నారు. భూములను కౌలుకు ఇచ్చిన డబ్బులతో అన్నయ్యకు వైద్యం చేసినప్పటికీ అవి చాలక బయట అప్పులు తీసుకొని వచ్చి వైద్యం చేయించినాము. వైద్యం కోసం డబ్బులు సరిపోకపోవడంతో సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో సహాయం చేయవలసిందిగా దాతలను కోరినాము. దాతల సహకారంతో వచ్చిన డబ్బులతో అమృత హాస్పిటల్, జనతా హాస్పిటల్ లో వైద్యం చేయించాము. 2021 సంవత్సరంలో కరోనా టైం లో రవి, రాజు నరేష్ లు తమ్ముళ్ళు వల్ల ప్రాణాలు లెక్క చేయకుండా అన్నయ్య సత్యం ను బ్రతికించడం కోసం రెండు నెలల పాటు వైద్యం కొరకు హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ వైద్యం చేయించారు. అన్న సత్యం రికవరీ అయ్యాక ఇంటికి తీసుకొచ్చాము. అనంతరం మృత్యుంజయ హోమం చేయిం చాము, నాటు వైద్యం ప్రకృతి వైద్యం కూడా చేయిం చాము. మా తమ్ముడు కోరికొప్పుల రాజశేఖ లవ్ మ్యారేజ్ (ఇంటర్ క్యాస్ట్) చేసుకున్నా కానీ గొడవలు మరచి మా నాలుగవ తమ్ముడు నరేష్ తన పెళ్ళికి చివరి తమ్ముడు రాజశేఖర్ అతని భార్య శాలినినీ పెళ్లికి ఆహ్వానించాము. ఆమె మా ఇంటికి వచ్చిన దగ్గర నుండి మా ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల మధ్య కలహాలు రేపి మా తండ్రి కోరుకొప్పుల పిచ్చయ్య మా తల్లి లక్ష్మి లతో ఇంట్లో దర్వాజలు పగలగొడతా. మిమ్మల్ని ఇంట్లో బంధించి గ్యాస్ లీకేజీ చేసి ఇంటికి నిప్పు పెట్టి చంపేస్తా అని భయపెట్టి మా అన్నదమ్ములను కూడా వీధి లోకి లాగి పరువు తీసి జైల్లో పెట్టిస్తా అని మా కుటుంబాన్ని బెదిరించింది. ఆమె వచ్చిన దగ్గర నుండి మా పెద్ద వదినతో సన్నిహితంగా ఉంటూ లేని పోని మాటలు చెప్పి వాట్సప్ గ్రూపులో దాతలు చేసిన సహకారం వల్ల వచ్చిన డబ్బులను రాజు, నరేష్ వాళ్లే తీసుకున్నారు అని ఆ డబ్బులు మీకు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి మా మరదలు మా కుటుంబంలో గొడవలు లేపి పెద్దమనుషుల వరకు తీసుకొని వచ్చింది. కమలాపురంలోని పెద్దమనుషుల సమక్షంలో ఐదు, ఆరు సార్లు పంచాయతీ చేయించి స్టేట్మెంట్ లెక్కలు చెప్పినా కానీ మా ఇంటి చిన్న కోడలు శాలిని మా వదిన రాణిని స్టేషన్ చుట్టూ తిప్పుతూ గ్రామ పెద్దలకు మేము డబ్బులు ఇచ్చామని నేనే సాక్ష్యం అని అబద్ధపు మాటలు చెప్పింది.మా పంచాయతీ విషయంలో కమలాపురం గ్రామంలోని అన్ని పార్టీల వారు ఉన్నారు. గ్రామ పెద్దలు వచ్చారు.పార్టీ పరంగా కాదు ఆమె చెప్పిన మాటలు అన్నీ వాస్తవం కాదు. గతంలో కూడా ఐదు, ఆరు సార్లు పెద్ద మనుషుల వస్తే ఒక్కతే వచ్చి మా అన్నయ్య పంచాయతీకి రాకుండా ఆమె ఒక్కతే వచ్చి సమస్య పరిష్కారం కాకుండా చేస్తుంది. విలేకరులకు తెలియజేయునది ఏమనగా మన కమలాపురం గ్రామంలో డబ్బులు తీసుకొని పంచాయతీ చేసే పద్ధతి లేదు. ఆమె ఇచ్చిన స్టేట్మెంట్ లో గ్రామ పెద్ద అయిన సిద్ధంశెట్టి లక్ష్మణరావు బద్నామ్ చేయడం కరెక్ట్ కాదు. నేను ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. ఉమ్మడి అప్పు కోసం ఐదు గుంటల భూమి అమ్ముకున్న విషయంలో కూడా సిద్ధంశెట్టి లక్ష్మణరావు మాకు సహకరించాడని దుష్ప్రచారం చేసింది. మా భూమి కొన్న వాళ్లను బెదిరించి వాళ్ళ మీద లేని పోని అబద్దాలు చెప్పి మీడియా ముందు వారి పేర్లు చెప్పి వాళ్ళ మీద కేసులు పెట్టి, ఇబ్బంది పెడుతుంది. నా భూమి నేను అమ్ముకున్న ఇట్టి విషయంలో వారికి సంబంధం లేదు అని ఇప్పుడు ఉన్న మిగులు భూమి నా ఐదుగురు కుమారులకు సమానంగా పంచిస్తానని మా తండ్రి చెప్పినా వినడం లేదు. మేము ముసలి వాళ్ళం అయినాము, మా ఆరోగ్యం బాగా లేదు నాకు బ్రెయిన్ ఆపరేషన్ అయినది, నా భార్య ఆరోగ్యం కూడా బాగా లేదు. మా కళ్ళు కూడా సరిగా కనపడటం లేదని మా వదిన రాణికి నా చిన్న తమ్ముడు రాజశేఖర్ అతని భార్య శాలిని ఇబ్బంది పెడుతున్నారని మా తండ్రి చెబుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని విజ్ఞప్తి చేయుచున్నాము. వదిన మరదలు చేసిన అర్ధరహితమైన ఆరోపనలు నమ్మవద్దని పిచ్చయ్య కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. తాము తప్పుచేస్తే శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# అక్కను అబాసు పాలు చేస్తే సహించేది లేదు

**ములుగు జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**ములుగు, జులై l, ప్రభాతవార్త :** నిజానిజాలు తెలియకుండా మంత్రి సీతక్కరువ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదనీ ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారుఅడవుల్లో ఏముందని రేవంత్ రెడ్డి, సీతక్క కమిషన్లు అడుగుతారనీ చెప్పుడు మాటలు విని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రీ వర్యులు సీతక్క మీద కొంతమంది తప్పుడు రాతలు రాసి ప్రచురించడం సిగ్గు చేటనీ అన్నారు.ప్రజలకు మంచిని నిజాన్ని చేరవేయాల్సిన పత్రికలు ఒక గిరిజన బిడ్డ మీద ఏడవడం సరైన పద్ధతి కాదు. మీ రాజకీయాలకోసం అదానీ, అంబానీల దగ్గర రేవంత్ రెడ్డి,సీతక్క కమిషన్లు అడుగుతున్నార ని అనడం ఏంత వరకు న్యాయం అని ఆయన ప్రశ్నించారు.సిగ్గు అనిపించడం లేదా గిరిజన మహిళ సీతక్క మీద బురద చల్లే ప్రయత్నం చేయడానికి ఒక్క రైతుకు కూడా ఒక్క లక్ష రూపాయలు కూడా రుణమాఫి చేయని బి.ఆర్.ఎస్ 42 వేల కోట్లు అంబానీకి మాఫీ ఎందుకు చేసిందో చెప్పాలి బీజేపీ ప్రభుత్వం పక్క దాయాది దేశంలో ఉన్న తీవ్రవాదులను వదిలిపెట్టి, స్వంత దేశం అయిన మావోయిస్టులను మట్టుబెడుతుంటే ఎందుకు రాయలేకపోతుంది ?క్షమాభిక్షకు వస్తామని, సంధికి వస్తామని ప్రత్యుత్తరాలు పంపిన కనికరం లేకుండా కాల్చి చంపుతుంటే ఎందుకు నోరు మెదపట్లేదనీ ఆయన తెలిపారు.మత తత్వ తీవ్రవాదానికి కొన్ని పత్రికలు తలొగ్గాయనీ ములుగు అడవులను అదానీ, అంబానీలకు అసలు ఎందుకు ఇస్తున్నారు అనేది లేకుండా ఏది పడితే అది రాస్తే పత్రిక ధర్మం కాదని ఉన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు

***ములుగు, జులై 1, ప్రభాతవార్త :***

ములుగు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేశారు.దేవాలయాల అభివృద్ధి కోసం రూ.1.42 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వంమంత్రి సీతక్క విజ్ఞప్తితో నిధులు మంజూరయ్యాయి.సీజీఎఫ్ నిధుల నుంచి రూ.1.42 కోట్లు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.గోవిందరావు పేట మండలం బుస్సాపూర్ జానకి రామాలయానికి రూ.12 లక్షలు, కొత్తగూడ మండలం గుంజేడు లోని ముసలమ్మ ఆలయానికి రూ. 50 లక్షలుములుగు మండలం జగ్గన్నపేట పుట్టా మల్లిఖార్జున స్వామి దేవాలయానికి రూ.30 లక్షలు, మల్లంపల్లి లోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, ములుగు పట్టణంలోని నాగేశ్వర స్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, రామాలయానికి రూ.10 లక్షలు మంజురుత్వరలో టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు అప్పగించనున్న అధికారులునిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు. ఆశ డే కార్యక్రమం .

***మంగపేట జూలై1, ప్రభాత వార్త.***

మంగపేట మండలంలోని చుంచుపల్లి వైద్య శాల పరిధిలో ఆశా డే సందర్భంగా ఆశల అందరికీ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు చేయాల్సిన, నిర్వహించాల్సిన విధులను గురించి వివరించారు ఈ వర్షాకాలంలో ప్రతిరోజు ఇంటింటి ఫీవర్ సర్వే డ్రై డే చేయాలని, జ్వరం ఉన్న వాళ్లకు రక్త పరీక్ష చేయాలని, వారిని హాస్పిటల్ కి పంపించాలని చెప్పడం జరిగింది, అదేవిధంగా చిన్నపిల్లలను, 60 సంవత్సరాలు పైబడిన వాళ్లను, గర్భిణీ స్త్రీలను, పాలిచ్చే తల్లులను ప్రత్యేకంగా గమనించాలని, వారంలో కనీసం 2సార్లైనా కలవాలని సూచించడం జరిగింది, గ్రామ పంచాయతీ వారి సహకారంతో ఊళ్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయాలని చెప్పడం జరిగిందని వైద్యురాలు యమున తెలిపారు. చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీ హెచ్ ఎన్ ఎలమంచిలి శైలజ రిటైర్మెంట్ సందర్భంగా ఆమెను పులమలతో , శాలువాతో సత్కరించారు .ఆమె 36 సంవత్సరాల 6 నెలల సర్వీస్ లో ఇక్కడ పీ హెచ్ సీలో ఆరు కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఆమెను ఘనంగా సన్మానించారు.

# ఏటూరునాగారం వార్త

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నోట్ బుక్ ల పంపిణీ.

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దశాబ్ద కాలంగా పేద విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ లను కీర్తిశేషులు వీరేపనేని రామదాసు సుబ్బమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడైన వీరపనేని డాంగే, ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకున్నందుకు డాంగే ప్రభుత్వ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సరం నోట్ పుస్తకాలను నోడల్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ ఆదేశ అనుసారంతో కళాశాల అధ్యాపకులచే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జిలకర వెంకన్న, గంద్రకోట గణపతి, కందాల కార్తీక్ రెడ్డి, డి.శోభారాణి, జి. సతీష్, ఎం.అనురాధ, రజియా, ఏ. సుకన్య, వి. నవ్యశ్రీ, ఎస్. డి. తైసిన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



తమతో కలిసి పసర జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న స్నేహితుని కుటుంబానికి 1988 89ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు పదివేల ఆర్థిక సాయం మంగళవారం అందించారు. గత పది రోజుల క్రితం, పసర గ్రామ చివరలో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో, ములుగు ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ,తమ మిత్రుడు గాంధీ నగర్ గ్రామానికి చెందిన చొప్పరి అంజయ్య (53) మరణించాడు అన్నారు. అతని భార్య మమత, కొడుకు రాజేందర్, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. తమ ఆత్మీయ స్నేహితునికి,ఘన నివాళులు అర్పించారు. భవిష్యత్తులో ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉంటే తమకు తెలియపరచాలని, భరోసా కల్పించారు. స్నేహితుని కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సమ్మిరెడ్డి, శ్యామల సమ్మిరెడ్డి, రెడ్డి కర్ణాకర్ రెడ్డి,బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, మునిగాల ఉదయ్ కుమార్, ఎం. వెంకటేశ్వర్లు, టీ.వీ రావు, సిలార్ పాష,తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఇన్చార్జి డి ఈ ఓ గా చంద్రకళ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

***ములుగు, జూలై 1, ప్రభాతవార్త :***

ములుగు జిల్లా ఇన్చార్జి డిఈఓ గా డి ఐ ఈ ఓ చంద్రకళ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా విద్యాశాఖ అధికారి జి పానిని ఏసీబీ అధికారులకు పట్టుబడుగా అతన్ని విధుల నుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వాసంతిని ఎఫ్ఎసి విద్యాశాఖ అధికారిగా నియమించారు. అయితే ఆమె ములుగు డీఈవోగా ఇన్చార్జి బాధ్యతలు తీసుకోవడంలో సుముఖంగా లేనందున జిల్లా కలెక్టర్ డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రకళకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# ఆపరేషన్ ముస్కాన్॥ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్11 కార్యక్రమాన్ని సంబంధిత శాఖ అధికారులు విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆపరేషన్ ముస్కాన్11 కార్యక్రమంలో భాగంగా మంగళవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయం లో ఎస్పీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షి ంచి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించాలనే లక్ష ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పని ప్రదేశంలో ఉన్న పిల్లలను పోలీసు బృందాలు, వివిధ శాఖల సమన్వయంతో దాడులు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షి తంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్10లోభాగంగా గతేడాది 24 పిల్లలకు వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ నరేష్ కుమార్, డిడబ్ల్యూఓ మల్లీశ్వరి, సీడబ్ల్యూఎస్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ దామోదర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వినోద, డీసీసీబీ, సీసీఎస్ ఇన్స్పెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, ఎన్జీవో ఆర్గనైజేషన్లు, రెవెన్యూ, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో రైతు ఉత్పత్తి సంఘాలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, సహకార సంఘాలకు డ్రోన్స్ పంపిణీపై వ్యవసాయ, ఉద్యాన, సహకార, డిఆర్డీఓ, నాబార్డ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ..జిల్లాలో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు డ్రోన్ల వినియోగంపై చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పంపిణీ చేసేందుకు 12 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, వాటిని మండలాల వారీగా ఒక్కో మండలానికి ఒక డ్రోన్ చొప్పున పంపిణీ చేయాలని తెలిపారు. ఇందుకోసం విజయవంతంగా నడుస్తున్న రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాల నుండి సభ్యులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ మూడు కేటగిరీల సంఘాలను ప్రామాణికంగా తీసుకుని మండలానికి ఒకటి చొప్పున అన్ని మండలాలు కవరు అయ్యేలా డ్రోన్ల పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఉద్యాన వనశాఖాధికారి సునీల్ కుమార్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీసీఓ వాల్య నాయక్, నాబార్డు ఈజిఎం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

వర్షాకాల సీజన్ సందర్భంగా సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని డోర్నకల్, కురవి, సీరోలు మండలాల్లో కలెక్టర్ పర్యటించారు. ఈ మేరకు బలపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరుపట్టికను మందుల స్టాక్ వివరాలను, పరిసరాలను పరిశిలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఆరోగ్యకేంద్రాల్లో సరిపడా మందులను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని, వెన్నారం గ్రామం అంగన్వాడికేంద్రంలో పిల్లలకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన, మన్నెగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో ఏ.ఐ ద్వారా బోధింపడుతున్న సబ్జెక్టులను విద్యార్థులు ఏ విధంగా నేర్చుకుంటున్నారో తెలుసుకున్నారు. వెన్నారం పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్‌ను గణనీయంగా పెంచుటలో గ్రామస్థుల భాగస్వామ్యాన్ని గమనించి అభినందించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, సంబందిత అధికారులు ఉన్నారు.



# సీజనల్ వ్యాదులను అరికట్టాలి

### -డిప్యూటి డిఎంహెచ్‌వో సుధీర్‌రెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై1,ప్రభాతవార్త:



వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ సీజనల్ వ్యాదులను అరికట్టాలని మహబూబాబాద్ జిల్లా డిప్యూటి డియం అండ్ హెచ్‌వో సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఆమ్ జంగిలిగొండను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాదులకు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో బ్లీచింగ్ వేయించాలని, ఫాగింగ్ చేయించాలని, దోమల అభివృద్ధిని నిలుపుదల చేయాలన్నారు. జంగిలిగొండ పరిధిలోని రోటిబండతండాలో డెంగ్యూ పాజిటివ్ కేసు వచ్చిందని, మెడికల్ క్యాంపులు, ఫివర్ సర్వేలు చేపట్టాలన్నారు. మురికిగుంటలు, టైర్లు, ట్యూబులు, కాలువల్లో మురికి నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వేడి పదార్థాలను తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.



# కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పై కేంద్రంపై ఒత్తిడి తెద్దాం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

జూన్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హైదరాబాద్ లోని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసంలో మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సోమవారం రోజున ఆయన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు.. నిర్మాణ పనుల్లో వేగం పెరిగేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేచ్చేలా పార్టీ పరంగా పోరాడాలని సూచించారు. ఉమ్మడి ఓరుగల్లు ప్రజల 40 ఏళ్ల కలను సహకారం చేసేందుకు కృషి చేద్దామని అన్నారు. స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేద్దామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాల్సిన విభజన చట్ట హామీల సాధనకై కలిసి ఉద్యమిద్దామని కోరారు. కేంద్రీయ విద్యాసంస్థలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొల్పేలా బీజేపీ ప్రభుత్వంపై పోరాడుదాం అని సూచించారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం విషయమై కేంద్రం వేగంగా చర్యలు చేపట్టేలా ఒత్తిడి తెద్దామని.. ఇందుకోసం అవసరమైన కార్యాచరణకు సైతం సిద్ధమవుదామని చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కాజీపేట మండలం కడిపికొండ గ్రామ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎంపీ లాండ్స్ నిధులు కేటాయించాలని కోరారు.

# మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### మహిళా శక్తి క్యాంటీన్

### నిర్వాహకులను అభినందించిన కలెక్టర్

ప్రభాతవార్త సుబేదారి:



స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ విజయవంతంగా ఏడాదిని పూర్తి చేసుకోవడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటై విజయవంతంగా సాగుతుండగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల సమక్షంలో గతేడాది జూన్ 29వ తేదీన ప్రారంభించారు. ప్రారంభోత్సవం నుండి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. నిర్వాహకులు నికితాంజలి బృందంతో కలెక్టర్ సంభాషించారు. క్యాంటీన్ నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఇదేవిధంగా మహిళలు విజయవంతంగా క్యాంటీన్ ను నిర్వహిస్తూ సమాజంలోని మరేంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, తదితరులతోపాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం లేకుండా చూడాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**క్షేత్ర స్థాయి లో శానిటేషన్**

**ఇంజనీరింగ్ తనిఖీలు...**

**రోడ్డు పై చెత్త వేస్తే జరిమానాలు**

**విధించాలని ఆదేశం.**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం లేకుండా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం హన్మకొండ పరిధి లోని 31,7,8 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలతో పాటు వడ్డేపల్లి బండ్ పై స్మార్ట్ సిటీ పనులు ప్రశాంత్ నగర్ లోగల 15 ఏం ఎల్ డి సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కమిషనర్ క్షేత్ర స్తాయి లో సందర్శించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ హనుమకొండ పరిధిలోని 30,7,8 డివిజన్ లలో గల హనుమకొండ మెయిన్ రోడ్డు, చౌరస్తా ప్రాంతాల్లో పర్యటించి గ్రీవెన్స్ లో స్థానికులు అందజేసిన ఫిర్యాదుల ఆధారం గా ఆ ప్రాంతం లో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డిసిల్టేషన్ ప్రక్రియ నిరంతరం జరగాలని మెష్ (జాలీ) లు ఏర్పాటు చేయాలని, ఆక్రమణలకు పాల్పడకుండా చూడాలని ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే పెనాల్టీలు విధించడం,తొలగించడం చేయాలని రోడ్డుమీద చెత్త వేస్తే జరిమానాలు విధించాలని ఆదేశించిన కమిషనర్ నిబంధనలు ఉల్లంఘించి చెత్త వేసిన టీ స్టాల్ యజమానికి రూ.10 వేలు పెనాల్టీ విధించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య సిబ్బంది తప్పకుండా రెయిన్ కోట్లు ధరించాలని సమయపాలన పాటించడంతో పాటు నాలుగుసార్లు థంబ్ వేయాలని ఆదేశించారు. వడ్డేపల్లి బండ్ ను సందర్శించి స్మార్ట్ సిటీ స్కీమ్ లో భాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బండ్ మీద ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్ కు సంబంధించిన అంచనాలను తయారు చేసుకుని రావాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. బట్టర్ ఫ్లై పార్కులో ఉన్న సమస్యలను గుర్తించి అట్టి పనుల ను పునరుద్ధరించాలని అన్నారు. అనంతరం ప్రశాంత్ నగర్ లో గల 15 ఏం ఎల్ డి సామర్ధం తో నిర్వహించబడుతున్న సీవేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సందర్శించి చేపడుతున్న ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకుని నిర్వహిస్తున్న రిజిస్టర్ లను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ ఈ ఈ రవికుమార్ డి ఈ కార్తీక్ రెడ్డి ఏఈ మేనక సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఒలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజుకు చేరుకున్న భద్రకాళి శాకాంబరీ ఉత్సవాలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు అరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4గంటలకు కు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "విప్రచిత్తా" నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని "మహావజ్రేశ్వరి" గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఎంతో పుణ్యం చేసుకుంటే వచ్చింది ఈ మనుష్య జన్మ పరోపకారార్ధమిదం శరీరం అని శాస్త్రం చెబుతోంది. పరులకు ఉపకారం చేయాలంటే మన దగ్గర జ్ఞానం, ఐశ్వర్యం, అధికారం లేదా వృత్తి నైపుణ్యం ఈ నాలుగింటిలో ఏదోకటి ప్రధానంగా కలిగియుండాలి. ఈ నాలుగు కూడా నిరంతర సాధన కఠోర పరిశ్రమ చేస్తేనే గాని సమకూరవు ప్రారబ్ధవశమున అసురీ శక్తులు జీవుడిలో అలసత్వం బద్ధకం రూపంలో ప్రవేశించి సాధనా మార్గం నుండి ప్రక్కకు తప్పించి ఆతతాయిగా మార్చి మానవ జీవితాన్ని వ్యర్ధపరుస్తాయి. మానవ జన్మ సార్ధకం కావాలంటే సాధనా సంపత్తి కావాలి. జీవుడు సాధనలో నిమఘ్నం కావాలంటే ఈ అసురీ శక్తులు దూరం కావాలి. అందుకు బిగన్మాత అనుగ్రహం కావాలి. విప్రచిత్తా అమ్మవారు బ్రాహ్మణుల బుద్ధియందు ప్రవేశించి బ్రాహ్మణులు వేదోక్త తత్త్వజ్ఞానంతో కూడిన వేదవిహిత కర్మలను ఆచరించే విధంగా చేసి తద్వారా అగ్నిష్టోమాది శ్రాతయాగాలు జరుపుచూ తద్వారా సకల జనులు తరించే విధంగా చేస్తుంది. అట్లాగే మహావజ్రేశ్వరీ మాత సాధకుడి సంకల్పాలను వజ్రసంకల్పంగా ధృఢతరం చేసి మనిషిని సాధనలో కృతకృత్యుణ్ణి చేసి ఆత్మోద్ధరణ జరుపుతుంది. అపుడు జీవుడు తాను తరిస్తూ పదిమందిని తరింపజేస్తాడు. ఈ విధంగా లోకకళ్యాణం జరుగుతుంది. జగన్మాత ఆరాధన వల్ల అని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మరియు ఉచిత ప్రసాద వితరణ ఏర్పాట్లు దేవాలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, శ్రీమతి గాండ్ల స్రవంతి మరియు బింగి సతీష్ లు పర్యవేక్షి ంచారు.

# డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

**వరంగల్ నగర మేయర్ శ్రీమతి**

**గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి పోతన జంక్షన్**

**బీట్ బజార్ ప్రాంతం లో పరిశీలన**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వరంగల్ ప్రాంతం లోని పోతన జంక్షన్ బీట్ బజార్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పోతన జంక్షన్ ప్రాంతం లో గల 12 మోర్ల జంక్షన్ ను విస్తరించాలని బీట్ బజార్ లో కల్వర్టు నిర్మించాలని 12 మోరీల వరకు డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు.నవీన్ థియేటర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను మేయర్ కమిషనర్ లు పరిశీలించారు. ఇదే ప్రాంతంలో చేతి పంపు పనిచేయడం లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు మరమత్తులు చేయించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.డ్రైన్ ల ఔట్ ఫ్లో బయటకు వెళ్ళేలా చూడాలని వర్షాకాలం నేపథ్యం లో డ్రైన్ ను ఎప్పటికపుడు క్లీన్ గా ఉంచుతూ వర్షం నీరు సులువుగా వెళ్లిపోయేలా ఉండాలన్నారు వర్షపు నీరు నిలువ ఉండకుండా లెవెల్స్ సరి చూడాలని బీట్ బజార్ ప్రాంతం లో డ్రైన్ సమస్యను పరిష్కరించాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు శ్రీనివాస్ రవి కుమార్ ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి టి పి ఎస్ లు యెర్షాద్ అనిల్ డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ హబీబ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# జర్నలిస్ట్ సాంబయ్య గౌడ్ ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



కాజీపేట మనం దినపత్రిక విలేఖరి గౌని సాంబయ్య గౌడ్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్ )హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి దామర వెంకటేష్, ఆంధ్రప్రభ కాజీపేట విలేకరి శ్యామ్ మంగళవారం రోజున ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల మహబూబాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబయ్య గౌడ్ త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న జర్నలిస్టుల మరణాలపై ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు వెంటనే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని మరణించిన జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించి వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు ఉచిత చికిత్స అందించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా తప్పదు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**

**వాడిన టీ కప్పులు చెత్త రోడ్డుపైన**

**వేసినందుకు రూ.10 వేలు పెనాల్టీ**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా తప్పదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హెచ్చరించారు. మంగళవారం క్షేత్రస్థాయి సానిటేషన్ పర్యటనలో భాగంగా ఏనుగుల గడ్డ ప్రాంతంలో టీ షాపు నిర్వాహకుడు వాడిన టీ కప్పులతో పాటు చెత్తను రోడ్డుపై వేయడంతో ఆగ్రహించిన కమిషనర్ షాపు నిర్వాహకుడికి రూ. 10 వేలు పెనాల్టీ విధించాలని ఆదేశించిన నేపథ్యంలో అధికారులు జరిమాన విధించి వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని షాపు నిర్వాహకులు వారి దుకాణాల నుండి వచ్చే చెత్తను కార్పొరేషన్ నుండి వచ్చే చెత్త తరలింపు వాహనాలకు మాత్రమే అందజేయాలని దుకాణ దారులు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకొని అందులోనే. వేసి స్వచ్ఛ ఆటో లకు అందించాలని ఇష్టానుసారంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లమీద వేస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా నగర వాసులు వివిధ దుకాణదారుడు బల్దియాకు సహకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.



# సమాజ హితైషులు వైద్యులు



**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూలై 1 (ప్రభాతవార్త) :*

సమాజ హితైషులు వైద్యులని వారిని గౌరవించడం ధర్మమని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం డాక్టర్స్‌డే సందర్భాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనగామ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి ఐఎంఏ జనగామ అధ్యక్షుడు డాక్టర్ జే.బాలాజీ అధ్యక్షత వహించారు. త్యాగానికి ప్రతీక అయిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ఐఎంఏ, కెమిస్ట్స్ నాయకులను అభినందించారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ఐఎంఏ సహకరించాలని కోరారు. రక్తదాతలకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. తొలుత స్వాగతం తెలిపిన సీనియర్ నాయకుడు డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, డాక్టర్ బిసి రాయ్ గురించి ప్రస్తావిస్తూ డాక్టర్స్ డే విశిష్ఠతను గురించి వివరించారు. జిల్లా వైద్యాధికారి డా.మల్లికార్జున్ రావు మాట్లాడుతూ జనగామ ఐఎంఏ వైద్యుల సహనశీలత సౌజన్య గుణాలను అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలను సఫలం చేయడంలో వైద్యుల సహకారం అందించాలని కోరారు. మంగళవారం శిబిరంలో 56మంది రక్తదానం చేసినట్లు రక్తనిధి వైద్యాధికారి డా.పి.కరుణాకర్ రాజు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల చీఫ్ పాథాలజిస్ట్ డా.అన్వర్, డా. ఏ.శ్రీనివాస్, పుర ప్రముఖులు కన్న పరశురాములు, డా.కల్నల్ మాచర్ల బిక్షపతి, క్రిష్ణ జీవన్ బజాజ్, కెమిస్ట్స్ అసోసియేషన్ నాయకుడు దేవరాజ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్.రాజమౌళి, కెమిస్ట్స్ కార్యదర్శి క్రిష్ణ, దోర్నాల వెంకటేశ్వర్లు, డా.కనకరాజు, డా.వెంకటాచలం, డా.ప్రదీప్, డా.సృజన్, డా.స్వప్నారాథోడ్, డా. రజినీ, డా.మోనిక, డా.అనూష, డా.ప్రీతీదయాళ్, డా.స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఐఎంఏ కార్యదర్శి డా.ఏ.శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు.

# ప్రతీ విద్యార్థి డ్రగ్స్‌పై అవగాహన కలిగిఉండాలి




**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, జూలై 1 (ప్రభాతవార్త) :*

ప్రతీ ఒక్క విద్యార్థి డ్రగ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. మంగళవారం జనగామలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో డౌన్ డ్రగ్స్ ఫ్రీ ఇండియా గురించి స్కూల్లో, కాలేజీలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి మాట్లాడుతూ ప్రతీఒక్క విద్యార్థి డ్రగ్స్ పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌ను ఏ రూపంలోనైనా విద్యార్థులకు చేరే అవకాశం ఉందని, దీనిపట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పాఠశాలకు దగ్గరలో అపరిచిత వ్యక్తులు తినేవి ఏవిఅమ్మినా తీసుకోరాదన్నారు. డ్రగ్స్‌ను అమ్మేవాళ్ళు చిన్నపిల్లలను, విద్యార్థులను టార్గెట్ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆశ అవేర్నెస్ సపోర్ట్ హెల్ప్ అండ్ యాక్షన్ స్కీం గురించి వివరించారు. ఇందులో భాగంగా బాల్యవివాహాలు చేసుకోవటంవలన అనర్థాలు, శిక్షల గురించి వివరించారు. ముఖ్యంగా బాల్యవివాహాలు చెల్లవని అన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మహావృక్షాల క్రింద వచ్చే చెట్లను నాటాలని, దానిని మూడు సంవత్సరాలు కాపాడితే ఆ తర్వాత అవే పెరిగి పెద్దగా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మోడల్ జూనియర్ కాలేజీ పాఠశాల ప్రిన్సిపాల్ జి.సునీత, ఉపాధ్యాయులు, పీఎల్‌వి జితేందర్, శేఖర్, సంజన రవీందర్ పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే



*రఘునాథపల్లి, జూలై 1 (ప్రభాతవార్త) :*

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి కడారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులతో పాటు గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యులకు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైద్యో నారాయనో హరి వైద్యులు చేసే సేవలు మరువలేని అని వారు కొనియాడారు. కార్యక్రమంలో పూర్వ జోనల్ చైర్మన్ కురెల్లి ఉపేంద్ర గుప్తా,కోశాధికారి యండి రహీం,పూర్వ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,ప్రదీప్, బచ్చు శ్రీనివాస్, మర్కాలా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- బాలాజీ క్లినిక్ ఆధ్వర్యంలో..:**

బాలాజీ క్లినిక్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బాలాజీ క్లినిక్ హాస్పటల్లో వైద్యులతో పాటు ఇతర సిబ్బంది శాలువాతో సన్మానం చేశారు. అనంతరం చెరుకు ప్రశాంత్ మాట్లాడుతూ.. వైద్యో నారాయనో హరి వైద్యులు చేసే సేవలు మరువలేని అని వారు కొనియాడారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి మండలకేంద్రంలోని బాలాజీ పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆసుపత్రిలో డాక్టర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు చెరుకు ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ వైద్యరంగం ఈవిశ్వంలో మహోన్నతమైన వృత్తి అని, వైద్యో నారాయణో హరి అనే నానుడి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. వైద్యుడు కేవలం మందులు ఇవ్వడం మాత్రమే కాకుండా... రోగితో సత్సంబంధాలు నెరిపి కొండంత ధైర్యం అందిస్తాడని గుర్తు చేశారు. అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి... స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ప్రయత్నిస్తాడన్నారు. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారని అన్నారు. వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈకార్యక్రమం డాక్టర్ రేవతి, డాక్టర్ నవీన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్-పలకలు పంపిణీ



*జనగామ కల్చరల్, జూలై 1 (ప్రభాతవార్త)*

లయన్స్ నూతన సంవత్సర ప్రారంభం, డాక్టర్స్‌డే సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పూర్వ జోన్‌చైర్మన్, లయన్ డాక్టర్ జైన రమేష్ నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు డాక్టర్ మాచర్ల బిక్షపతి, చార్టెడ్ అకౌంటెంట్ లయన్ బుస్సా సిద్దేశ్వర్‌లను డాక్టర్స్‌డే చార్టెడ్ అకౌంటెన్స్‌డే సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బండ దయాకర్‌రెడ్డితో పాటు క్లబ్ పెద్దలు, పూర్వరీజియన్ చైర్మన్ ఎడమ సంజీవరెడ్డి, పూర్వజోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణారెడ్డి, కోశాధికారి కాసం సుకుమార్,క్లబ్ పెద్దలు తొడుపునూరు వెంకటనారాయణ, పాఠశాల పెద్దలు సిహెచ్.కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానాచార్యులు ఎ.బాలనర్సయ్య, పాఠశాల అధ్యాపకబృందం ఆచారిని, ఆచార్యులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## గోపాల్‌స్వామి తండా రహదారి పనులు పూర్తిచేయాలి



*రఘునాథపల్లి, జూలై 1 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామపంచాయతీ పరిధిలో గల గోపాల్ స్వామి తండాకు వెళ్లే రహదారి నిర్మాణం కేవలం కంకర పరచిన స్థాయిలోనే ఆగిపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్, మండల అధ్యక్షుడు బానోత్ విజయ్ కుమార్ నేతృత్వంలో తండా ప్రజలతో కలిసి రహదారిని పరిశీలించారు.గోవర్ధనగిరి నేషనల్ హైవే నుండి గోపాల స్వామి తండాకు సుమారు మూడు కిలోమీటర్ల పొడవునా కంకర పరచి అసంపూర్తిగా నిలిపివేశారు.సంవత్సరం క్రితము మొదలుపెట్టిన బీటీ రోడ్డు పనులు కంకర పరచి మధ్యలో వదిలేయడం తో ప్రజలు రాకపోక లకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు అనేకసార్లు ఎదురవుతున్న సమస్యల గురించి గిరిజన శాఖ సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటికే వరకు పనులు ప్రారంభించలేదు రోడ్డు పనులు మధ్యలో వదిలేసి ప్రజలతో వాహనదారులతో చెలగాటమాడుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు స్పందించే రోడ్డు పనులు పూర్తి చేసే అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు.రహదారి పనుల చేయడం కోసం సంబంధిత అధికారులను నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవ తీసుకొని నిర్లక్ష్యంగా ఉండే అధికారులకు సూచనలు ఇచ్చి పనులు పూర్తి చేయించాలన్నారు గిరిజన తండాలో కనెక్టివిటీ రోడ్డు మెరుగుపడితే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు బానోత్ రూప్ సింగ్ , బుక్యా బిక్షపతి, ధరావత్ పాండ్యా ,జయరాం గుగులోత్ అమ్ము, వాగ్యా, పాప్ సింగ్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం..

*జనగామ రూరల్, జూలై 1 (ప్రభాతవార్త) :*



జనగామ మండలం పెంబర్తి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీకళాశాల అర్హులైన అభ్యర్థుల నుండి అతిథి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె.భాగ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో ఖాళీగాఉన్న కంప్యూటర్‌సైన్స్ పోస్టుకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతోపాటు యుజిసి నెట్/ సెట్ / పిహెచ్‌డి అర్హతగల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులు జూలై 3వ తేదీ వరకు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు 7013310928 / 9441255110 సెల్ నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె.భాగ్యలక్ష్మి తెలిపారు.

## ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*తరిగొప్పుల, జూలై 01 (ప్రభాతవార్త):*



ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం హైద్రాబాద్లోని తన నివాసంలో మండల బీ ఆర్ఎస్ నేతలు కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.ఎం ఎల్ ఏ ఆరోగ్యం త్వరగా కుదుట పడి జనగామ ప్రజల సేవ కోసం ప్రజా క్షేత్రంలోకి రావాలని దేవుడుని కోరుకున్నారు.మండల అధ్యక్షుడు పింగిలి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లాని కలిసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ముద్దసాని వెంకటరెడ్డి, సుదర్శన్ గౌడ్,మాజీ ఎం పి టి సి జుమ్మాల్ నాయక్,చెన్నూరి సంజీవులు,ఏదెల్లి శ్రీనివాస్ రెడ్డి,తాళ్లపల్లి రాజేశ్వర్,సెల్లా రాజు,వెంకట్ రాజయ్య, ఖాత టోని,సత్తయ్య,కొండ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే: పెద్ది

## -గ్రామాల్లో మనం చేసిన అభివృద్దే మనల్ని గెలుపిస్తుంది

*దుగ్గొండి, జూలై 1, ప్రభాతవార్త*

దుగ్గొండి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్‌దే అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలోని జిఆర్‌బి ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి మనలను గెలుపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేపట్టినప్పటి నుండి గెలిచిన శాసనసభ్యులు మండల అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించడం లేదని విమర్శించారు. కోట్లాది రూపాయలు దుగ్గొండి మండలానికి తీసుకువచ్చి అన్నదాతలకు పంట




నష్టపరిహారం అందించిన ఘనత బిఆర్ఎస్‌దే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుకు నోచుకోలేదన్నారు. గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుంటామన్నారు. అనంతరం నాచినపల్లి మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు, గుడిమహేశ్వరం మాజీ సర్పంచ్ అడప సుధాకర్ మరికొంత మంది పెద్ది సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, వంగేటి అశోక్, పల్లాటి జూపాల్‌రెడ్డి, తోటకూరి రాజు, పల్లాటి కేశవరెడ్డి, గుండెకారి రంగారావు, కామిశెట్టి ప్రశాంత్, శంకేషి కమలాకర్, ఇట్టబోయిన స్వామి, సింగతి రాజన్న, పెండి కుమారస్వామి, తిరుపతిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్యామ్, సుమన్, ఆరె జైపాల్‌రెడ్డి, చందుగౌడ్, ఊరటి రవి, ముదురకోల కృష్ణ, గుండెకారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

*నర్సంపేట, జూలై 1, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని ఒకటో వార్డులో కారల్ మార్క్స్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఒకటవ వార్డు ఇంచార్జ్ లక్కార్స్ రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాజీ కౌన్సిలర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్, నాయకులు కందికట్ల వీరేష్ మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం పార్టీని సంస్థగతంగా అభివృద్ధి చేస్తూ కమిటీలు ఎన్నిక చేయడం జరుగుతుందని అందులో భాగంగానే పార్టీలో చేరిన వారికి తగు ప్రాధాన్యతీస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందించిన లక్ష్యం తోటి శాసనసభ్యులు మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులుతో పాటు మౌలిక సదుపాయాలు అందించాలని ఉద్దేశంతోటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అందలో భాగంగా కాలనీలో నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గెల్ల లావణ్య రాజు, చింతకింది ఉపేందర్, పోలేపాక రాజు, వేణు, కందిక కిషన్, రసూల్, కల్లెపల్లి రాకేష్, సాంబర్ రవి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఒకటో వార్డు నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి కెమికల్ ప్లాంట్ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

*నర్సంపేట, జూలై 1, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో పాశమైలారం సిగాచిర కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పత్రికలకు ఒక ప్రకటణ విడుదల చేశారు. ఫ్యాక్టరి ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఇలాంటి ప్రమాదాలు దేశంలో ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయని కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. నిన్న జరిగిన ప్రమాదంలో 19మంది మరణించినట్లు, 50మందికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయని ఇంకా ఎంత మంది మరణిస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు, యాజమాన్యాలు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మృతిచెందిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తీవ్ర గాయాలైన కార్మికులకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై క్రిమినెల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## నూతన సబ్‌పోస్టు మాసర్టర్‌కు సన్మానం

*నల్లబెల్లి, జూలై 1, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ సబ్ పోస్టు మాస్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అనల్‌కి దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఎమార్పిఎస్ మాజీ మండల కమిటి అధ్యక్షులు పరికి రత్నం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లబెల్లి మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విశష్టమైనటువంటి సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సేవలు అందించాలని తద్వారా నిరుపేదలైనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ జనరల్ కమ్యూనిటీ ప్రజలకు నిత్యం పోస్టు ఆఫీస్ ద్వారా ప్రజా ప్రయోజనమైనటువంటి పథకాలను అందించాలని ఆర్థికంగా సామాజకంగా బలోపేతం చేయుటలో ముందు వరుసులో ఉంటూ నిత్యం సేవలందించాలని వారు అన్నారు. పోస్టల్ డిపార్టెమెంట్ బాధ్యులు రూప్‌సగర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కమరికాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

*ఖానాపురం, జూలై 1, ప్రభాతవార్త*

ఖానాపురం గ్రామ లక్కమరికాపు సంఘం నూతన కమిటీని మంగళవారం ఎనుకున్నారు. అధ్యక్షునిగా మెడిద కుమార్, గౌరవ అధ్యక్షునిగా ఏసిరెడ్డి రవి, ఉపాధ్యక్షుడుగా ఊరటి కుమారస్వామి, కార్యదర్శిగా ఊరటి అనిల్, సహాయ కార్యదర్శిగా కడుదురి వినయ్, కోశాధికారిగా ఏసిరెడ్డి సంపత్, పాలకవర్గ సభ్యులు సింగిరెడ్డి రమేష్, కడుదురి స్వామి, పెంతల కొమురయ్య, కడుదురి చంద్రమౌళి, పెండ్లి ఆనంద్, పెండ్లి అనిల్, పెంతల శ్యామ్, పెండ్లి రాములుని ఎన్నుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

*నర్సంపేట, జూలై 1, ప్రభాతవార్త*



నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సదుర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ 03-07-2025 గురువారం రోజున ఉదయం 10 గంటలకు మాదన్నపేట రోడ్డులోని సిటిజెన్ క్లబ్‌లో మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని అట్టి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశానికి నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ సొసైటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, మహిళలు, యూత్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాలు, అందరు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్చార్జి మోటురి రవి, కడారి కుమారస్వామి, వళ్ళల కర్ణకర్, అల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

*నర్సంపేట, జూలై 1, ప్రభాతవార్త*

జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్‌కి సమ్మె నోటిసు ఇవ్వడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటియూ జిల్లా కార్యదర్శి అరూర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉన్నటువంటి హక్కులను ఈ నాలుగు లేబర్ కోడ్ వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆదాని అంబానికి మేలు జరిగేలా ఈ కేంద్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుందని కార్మికుల పక్షాన అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. ఇది కార్మికులు గ్రహించి ఈ సమ్మెలో భాగస్వామ్యం అయ్యి మన హక్కులను మనం కాపాడుకోవాలని మనకు పనికి తగ్గ ఫలితం ఇవ్వకుండ పెట్టుబడిదారుల మన కష్టాన్ని దోచుకుంటున్నారని అన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, నాయకులు ఇప్ప సతీష్, జగన్నాథం కార్తీక్, మోలుగురి రాజు, మున్సిపాలిటీ కార్మికులు యశోద, హన్మకొండ మరియా, ఉమా, ఎలిషా తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీ టెక్నో స్కూల్లో జాతీయ వైద్యుల దినోత్సవం

*నర్సంపేట, జూలై 1, ప్రభాతవార్త*




లక్నెపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్‌లో మంగళవారం నేషనల్ డాక్టర్స్ డే సెలబ్రేషన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ. రాజేంద్రప్రసాద్ రెడ్డి హాజరైనారు. భారతరత్న అవార్డు గ్రహీత పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా సేవలందించిన డాక్టర్ బిధాయ్ చంద్రరాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు దేశాలలో ఈ వేడుకలను జరుపుకుంటారు. ఆరోగ్య సమాజం లక్ష్యంగా ఎంచుకొని అంకిత భావంతో నిస్వార్ధంగా రోగులకు సేవ చేయడమే వైద్యుల గురుతల బాధ్యత ఆ దిశగా విద్యార్థులు బాగా చదివి, వైద్య వృత్తిలో స్థిరపడి, బడుగు, పేద, వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని అప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని గుర్తుచేశారు. విద్యార్థులు వైద్యుల వేషధారణతో వచ్చి భవిష్యత్తు లక్ష్యానికి అనుగుణంగా చక్కని ఉపన్యాసం ఇచ్చారు. ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో వైద్య రంగంలో రాణిస్తూ దేశానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్, ఉపాధ్యాయులు, రమేష్, రవీందర్ రెడ్డి, రాజేష్, రాజు, ప్రీతి, అనిత, పూర్ణిమ, రాజ్‌కుమార్, సునీత, ప్రద్యుమ్న, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలి

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్‌ను బ్రాంచీ నాయకులు కోరారు. గోదావరిఖనిలో మర్యాద పూర్వకంగా కలసిన భూపాలపల్లి బ్రాంచీ, కేంద్ర కమిటీ నాయకులు ఏరియా ఆసుపత్రిలో సింగరేణి ఉద్యోగులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించుటకు చొరవ చూపాలని, అండర్ గ్రౌండ్ గనులలో మ్యాన్ రైడింగ్ పనులను విస్తరించాలని, ఇన్‌కంటాక్స్ రద్దు, మారుపేర్ల మీద నెలకొన్న సమస్యలను పరిష్కరించుటకు యాజమాన్యంతో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మదుకర్‌రెడ్డి, యూనియన్ మహిళా విభాగం రాష్ట్ర అద్యక్షురాలు మద్దినేని శేషారత్నం, సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, రఘుపతిరెడ్డి, డిప్యూటి జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్‌లు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, బ్రాంచీ సెక్రటరీలు కుడుదుల శంకర్, రవికిరణ్, రాజేష్ ఠాకూర్, రాజిరెడ్డి, సంఘం శ్రీనివాస్, రమేష్, రాజయ్య, కృష్ణ, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

*చిట్యాల, జూలై 1 ప్రభాతవార్త:*



ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈనెల 7న ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకుడు, భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి కూలికపోవు వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఇన్చార్జి బుల్లి బాబు మాదిగ, మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు హాజరై మాట్లాడారు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని కోరారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏ బి సి డి వర్గీకరణ నేపథ్యంలో గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు, రోగులకు పండ్లు పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా, మండల నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ, ప్రధాన కార్యదర్శి కాటుకూరి మొగిలి (నేచర్) , వికలాంగుల జిల్లా నాయకుడు సాదా రమేష్, ముదిరాజ్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వినోద, రమేష్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాండ్ వాయిద్య కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

*చిట్యాల, జూలై 1 ప్రభాతవార్త:*

బ్యాండ్ వైద్య కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని బ్యాండ్ వాయిద్య కళాకారుల అసోసియేషన్ జిల్లా నాయకులు పొనగంటి మొగిలి, మురహరి మొగిలి, ఎండి రజాక్, నే రుపటి పాణి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో బ్యాండ్ వాయిద్య కళాకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బ్యాండ్ వాయిద్య కళాకారుల కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏ లాంటి సంక్షేమ పథకాలు అందక బ్యాండ్ వాయిద్య కళాకారులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాండ్ వాయిద్య కళాకారులపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ కనబరచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చిట్యాల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. అధ్యక్షుడిగా పర్లపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా ఎండి రఫీ, ఉపాధ్యక్షుడిగా ఏకు సమ్మయ్య, కార్యదర్శిగా నద్దునూరి ప్రభు, కోశాధికారిగా మిన్నాపురం భద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా రేణు కుంట్ల మల్లేష్, ఎండి జిలాని, ఎండి లాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు తెలిపారు.



## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జయశంకర్ జిల్లాకు బంగారు పతకాలు

కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్

*భూపాలపల్లి రూరల్, జూలై 1, ప్రభాతవార్త :*



మహబూబ్ నగర్ లో నిర్వహించిన తెలంగాణ కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థులు పాల్గొని పలు విభాగాలలో పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ ( కరాటే ) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మ్యూజికల్ క్రియేటివ్ ఫామ్ విభాగంలో టి హరిణి బంగారు పతకం, బి మగ్న నిర్వాన వెండి, టి దృతిపర్ణిక, ఎం విధ్విన్, బి లవణ్ కుమార్, బి ఆరాధ్య లు రజిత పతకాలు సాధించారని తెలిపారు. క్రియేటివ్ వెపన్ విభాగంలో పి అవిక వెండి పతకం, టి హరిణి, కె కౌశిక్ మగ్న నిర్వాన రజిత పతకాలు, చిల్డ్రన్, ఎంగెస్ట్ కేటగిరి పాయింట్ ఫైటింగ్ విభాగంలో బి ఆరాధ్య వెండి పతకం, టి హరిణి రజిత పతకం, బి మాగ్న నిర్వాన, కె హరిణి, టి దృతిపర్ణిక లు వెండి పతకాలు, ఎం విధ్విన్ బంగారు , కె కౌశిక్, ఎం విధిష దేవి రజిత పతకాలు, ఎస్ సంజన బంగారు పతకం సాధించారన్నారు. అదేవిధంగా లైట్ కాంటాక్ట్ ఫైటింగ్ విభాగంలో ఎం విధిష దేవి, ఎస్ సంజన, బి లవణ్ కుమార్ లు బంగారు పతకాలు, కె హరిణి రజిత పతకాలు, సీనియర్ మాస్టర్స్ విభాగంలో క్రియేటివ్ ఫామ్, క్రియేటివ్ వెపన్ విభాగాలలో జి అశోక్ వెండి, రజిత పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన తమ విద్యార్థులను తెలంగాణ కిక్ బాక్సింగ్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి మహిపాల్ లు ప్రత్యేకంగా అభినందించినట్లు ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## పదవి విరమణ కార్మికుని సన్మానం

*భూపాలపల్లి, జూలై 01, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 ఇంక్లైన్ గని లో పదవి విరమణ పొందిన బట్టు మల్లారెడ్డి వారి సహచరికి ఏఐటీయూసీ గుర్తింపు సంఘం గని ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఏరియా సహాయ కార్యదర్శి ఎండి ఆఫీస్ పాషా గారు పదవి విరమణ పొందుతున్న బట్టు మల్లారెడ్డి గారితోపాటు వారి సహచరికి శాలువతో పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ కోసం ఇన్ని సంవత్సరాలు పనిచేసిన మల్లారెడ్డి కుటుంబం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారి కుటుంబానికి భగవంతుడు తోడుగా ఉండి వారిని చల్లగా కాపాడాలని మాట్లాడారు. పాల్గొన్నవారువి మల్లికార్జునరావు, పి నారాయణమూర్తి, వి రాజేందర్, వై ప్రకాష్, కే తిరుపతిరెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, బి రాయమల్లు, డి రఘు, ఎస్ తిరుపతి, జన్న రాజు, టి రమేష్, తుమ్మలపల్లి శ్రీనివాస్, ఏడుకొండలు,సిహెచ్ రామచందర్, జి భీమేష,బి శ్రీనివాస్, ఎండి హసన్, జి సాంబయ్య బి సధాకర్, కే మల్లికార్జున్, వినయ్, ఎండి సర్వర్ మియా,బండారి శ్రీనివాస్, వి రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిసినట్లు ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం అండర్ 10, 12, 14 సంవత్సరాల విభాగాలలో బాలబాలికలు పాల్గోన్నట్లు తెలిపారు. రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, బ్యాక్‌త్రో, జావిలిన్‌త్రో, స్టాండింగ్ బ్రాడ్‌జంప్ పోటీలు నిర్వహించగా అత్యంత ప్రతిభ కనబరచిన 20 మంది క్రీడాకారులను జూలై 6న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పర్స శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్‌లు సూదం సాంబమూర్తి, పూర్ణిమ, శ్రీనివాస్, సృజన, వీరన్న, జితెందర్, రమేష్, గౌతమి, రాజబాబు, లక్ష్మణ్, రఘువీర్ తదితరులు పాల్గోన్నారు.

## సింగరేణి ఆద్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం


*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఆసుపత్రిలో మంగళవారం జాతీయ వైద్యల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గొప్పదని, వైద్యులు దేవునితో సమానమని, మానవాళికి పునర్జన్మ ఇవ్వడం వీరికి మాత్రమే సాధ్యమన్నారు. కరోనా సమయంలో వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పేషంట్లకు వైద్య సేవలను అందించటం అభినందనీయమని అన్నారు. కరోనా సమయంలో ఏరియా ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ క్రమంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడటం జరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి ఏరియా ఆసుపత్రిలో విశిష్ట సేవలను అందించిన డాక్టర్ సురేష్‌ను ప్రశంసా పత్రంను అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, ఏసీఎంఓ డాక్టర్ పద్మజ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తదితరులు పాల్గోన్నారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి

*రేగొండ జూలై 1, ప్రభాతవార్త :*



మండలంలోని దుంపల పల్లి గ్రామానికి చెందిన పోలు దాసరి రేణుక (50) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రేణుక గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుంది. గత నెల 24న నొప్పి ఎక్కువ కావడంతో తట్టుకోలేక పురుగుల మందు తాగి ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజిఎంకు అక్కడి నుంచి హైదరాబాద్ కు తరలించారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

# ఘనంగా బెల్లయ్యనాయక్ జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ టౌన్,జూలై1,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ జన్మదిన వేడుకలను మంగళవారం మహబూబాబాద్ జిల్లా కాంపు కార్యాలయంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు కేక్ కట్‌చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లయ్యనాయక్ గత 30సంవత్సరాల నుండి లంబాడ హక్కుల పోరాట సమితిని స్థాపించి తమ జాతి రిజర్వేషన్ కోసం, తండాలో గ్రామపంచాయతీలను సాదించి కాంగ్రెస్ పార్టీలో జాతీయస్థాయిలో లీడర్‌గా ఎదిగారన్నారు. ఇటీవల నాగార్జునసాగర్‌లో ఏడు రోజుల పాటు రాష్ట్ర శిక్షణ తరగతులను నిర్వహించి ఆదివాసి కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తున్న బెల్లయ్యనాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పిసీసీ, ఏఐసీసీ నేతలు బెల్లయ్యనాయక్‌కు కీలకమైన పదవులను కేటాయించేలా చూడాలని కోరుతున్నా మన్నారు. సత్యమ నోరమ, వెన్నమల్ల వెంకటస్వామి, లింగాల వీరభద్రం, లకావత్ పద్మాబాయి, శంకర్‌నాయక్, చెన్న సీతారాములు, విజయలక్ష్మి, గఫూర్, వెంకన్న, రాము, దుర్గేష్, లక్ష్మి, విజయ, రాజేందర్, యుగంధర్, నారాయణ, అశోక్, దేవి, రాంబాబు, నరేష్, మాధవి, పద్మ, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

**-వ్యవసాయ అధికారి రాంజీ**

**బయ్యారం,జూలై1,ప్రభాతవార్త:**



నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ మండలంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాయతీలో సాయిబాబా ట్రేడర్స్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా అనేది నానో టెక్నాలజి ఉపయోగించి తయారుచేసిన ద్రవరూప ఎరువు. ఇది సాంప్రదాయ యూరియాకు ప్రత్యమ్నాయంగా ఉపయోగపడుతుందని నానో యూరియాలో నత్రజని కణాలు చాలా చిన్నపరిమాణంలో ఉంటాయన్నారు. దీని వల్ల మొక్కల పెరుగుదల మెరుగ్గా ఉండడంతో పాటు, భూమికి హాని తక్కువ, నీటివినియోగం తగ్గడంతో పాటు పంట దిగుబడి పెరుగుతుందన్నారు. నానో యూరియా వాడే ముందు దాని వినియోగంపై పూర్తి అవగాహన పొందడం చాలా ముఖ్యం అన్నారు. అవసరమైతే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఏఓ రాంజి రైతులను కోరారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,జూలై1,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్స్‌డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రోగ్రాం అధికారులను జిల్లా వైద్యఅధికారి డాక్టర్ రవిరాథోడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రఖ్యాత వైద్యుడు, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతప్రభుత్వం 1991జూలై1న జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, సుధీర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, విజయ్, శ్రావణ్, జిల్లా డిప్యూటి మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎన్‌హెచ్‌ఎం నీలోహణ, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, శారధ, పురుషోత్తం, రామకృష్ణ పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు అందుబాటులో ఉండాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్**

**బయ్యారం,జూలై1,ప్రభాతవార్త:**



ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. మంగళవారం ఆశాడే పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు సమయానికి మెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్యకేంద్రం వైద్యులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని అన్నారు. రోగనిర్ధారణ వైద్యం, మాత శిశుసంరక్షణ సేవలు



నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, అదేవిధంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఆయా కేంద్రాల్లో శుభ్రత, ఔషదాలు సరైన రీతిలో ఉండాలన్న దానిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పెర్కొన్నారు. అనంతరం బయ్యారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రత్యేకమైన టెన్ బెడ్ ఫివర్ వార్డును, ఆపరేషన్ థియోటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, శివ, ఉస్మాన్, బస్తీ దావఖాన వైద్యాధికారి డాక్టర్ సుధీర్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సబ్‌యూనిట్ ఆఫిసర్ రామకృష్ణ, సీసీ అనిల్‌కుమార్, ఫార్మసీ ఆఫిసర్ రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తాచాటాలి

**బయ్యారం,జూలై1,ప్రభాతవార్త:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బయ్యారం మండలంలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వన్నం రామారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు గొప్పవరం

**బయ్యారం,జూలై1,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లులేని నిరుపేదలకు గొప్పవరం అని బయ్యారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపేదల పట్ల నియోజకవర్గం నుండి మారుమూల గ్రామాల వరకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే సమస్యలకు స్పందించి సమస్యలను తీరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక చొరవ చూపుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

**బయ్యారం,జూలై1,ప్రభాతవార్త:**



కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మండల యూత్ నాయకులు కృషిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్‌కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామిలను దశలవారిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామిలలో భాగంగా నిరుద్యోగ యువతియువకులకు ఉద్యోగ కల్పన, రాజీవ్‌యువకిరణాలు, గ్యాస్‌సబ్సిడి, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతుభరోసా, సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్, అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇళ్లు, ఇలా ఇచ్చిన హామిలన్నింటిని దశలవారిగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## సంచుల్లో మట్టి నింపారు.. మొక్కలు నాటడం మరిచారు

**-సంచుల్లో పెరిగిన గడ్డి..**

**అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

**చిన్నగూడూరు,జూలై1,ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టూ గ్రామగ్రామాన నర్సరీలు ఏర్పాటు చేశారు. అయితే చిన్నగూడూరు



మండలంలోని ఒ గ్రామంలో నర్సరీలో మట్టితో సంచులను నింపారు కాని అందులో మొక్కలు నాటడం మర్చిపోయారేమో గాని ఖాళీ సంచులు దర్శనమిచ్చాయి. వివరాల్లోకి వెళితె మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మట్టితో నింపి మొక్కలు పెంచకుండా ఖాళీగా వదిలేసిన సంచులు, ఖాళీ సంచుల్లో ఏపుగా పెరిగిన గడ్డి మాత్రమే దర్శనమిస్తున్నాయి. లక్షలాది రూపాయలతో నర్సరీలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన పచ్చదనంతో విలసిల్లాలని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్న కొందరి నిర్లక్ష్యానికి పిచ్చిమొక్కలు పెరిగి సాక్ష్యాలుగా దర్శన మిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలు నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వైద్య రంగం విశ్వంలో మహోన్నతమైన వృత్తి

తొర్రూరు జులై 01 ప్రభాతవార్త

వైద్యరంగం ఈ విశ్వంలో మహోన్నతమైన వృత్తి అని వైద్యుల సేవలను ప్రజలు అందిపుచ్చుకోవాలని తొర్రూరుఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసిన అనంతరం వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం స్థానికులకు అల్పాహారం అందించారు.సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అనే నానుడి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. వైద్యుడు కేవలం



మందులు ఇవ్వడం మాత్రమే కాకుండా... రోగితో సత్సంబంధాలు నెరిపి కొండంత ధైర్యం అందిస్తాడని గుర్తు చేశారు. అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి... స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ప్రయత్నిస్తాడన్నారు.సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి మాట్లాడుతూ క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారన్నారు.వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీఎల్ టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వి.శారద,జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప,వైద్యులు బి.శంకర్, వంచగిరి గిరిప్రసాద్,అనిల్,కిరణ్ కుమార్, జ్వలిత, మీరాజ్,నందన,ప్రియాంక, శృతి,సోనా, స్వాతి, మహేష్, సబిత,ఫాతిమా,మాధవి, సేవా తరుణ్ ప్రతినిధులు వి.శైలజ, రాజ సుకన్య, ఉమాదేవి,బి.పద్మ, సులోచన, జ్యోతి, సంధ్యారాణి, సబితా తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మా తండాలో మా రాజ్యం : ఎల్ఎచ్‌పిఎస్

### ఎల్ఎచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

నెల్లికుదురు,జులై 1, ప్రభాతవార్త



లంబాడి జాతి ఆత్మ గౌరవం కోసం,సామాజిక న్యాయం కోసం,రాజ్యాధికారం కోసం మా తండాలో మా రాజ్యం ప్రధాన నినాదంతో ఏర్పాటైయిందే ఎల్ఎచ్‌పిఎస్ (లంబాడ హక్కుల పోరాట సమితి) అని ఎల్ఎచ్‌పిఎస్ సీనియర్ నాయకులు,మాజీ మానుకోట సర్పంచ్ భూక్య నెహ్రూనాయక్ అన్నారు.మంగళవారం ఎల్ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు జాటోతు వీరన్ననాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భస్టాండ్ సెంటర్లో ఎల్ఎచ్‌పిఎస్ జెండా గద్దెవద్ద నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను అవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు ఎల్ఎచ్‌పిఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ...ఎల్ఎచ్‌పిఎస్ తలపెట్టిన మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో నేడు తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకోగలిగామన్నారు.లంబాడిలకు కుల జనాభా ప్రకారం విద్య,ఉద్యోగ,సాంఘిక,ఆర్థిక రాజకీయ రంగాల్లో సాధించుకుని, తద్వార రాజ్యాధికారంలో సర్వజనులతో లంబాడీలను భాగస్వాములు చేయాలన్నదే ప్రస్తుత ఎల్ఎచ్‌పిఎస్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,నాయకులు ఆకుతోట సతీష్,ఇట్టి దేవేందర్‌రెడ్డి,ఎల్ఎచ్‌పిఎస్ నాయకులు గుగులోతు బాలాజీ నాయక్,సుందర్‌నాయక్,బాలాజీ నాయక్,లింగ్య నాయక్,లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భావి భారతపౌరులు

నెల్లికుదురు,జులై 1, ప్రభాతవార్త

నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని కాంగ్రేస్ పార్టీ యువజన నాయకులు ఆకుతోట సతీష్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం పాఠశాల ఎమ్ఎం విద్యార్థుల అవసరాల నిమిత్తం యువనాయకులు సతీష్‌కు తెలియచేసిన క్రమంలో స్పందించిన యువనాయకులు సతీష్ మంగళవారం పాఠశాల విద్యార్థులు 56మందికి టీ షర్టులతోపాటు షూలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ భవిష్యత్ తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడ్తుందని,విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అందించినప్పుడు చదువుపై ఇష్టం పెరిగి జ్ఞానం లభిస్తున్నదనేది తమ ఉద్దేశ్యం అన్నారు.ఈ క్రమంలో పాఠశాల ఎమ్ఎం విద్యార్థుల అవసరాలను గుర్తించి తనకు తెలియచేయడంతో తక్షణమే స్పందించామన్నారు.అనంతరం ఎమ్ఎం సోమయ్య మాట్లాడుతూ....విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నేడు పాఠశాలలో విద్యార్థులకు టీ షర్టులతోపాటు షూ లను అందచేసిన యువనాయకుడు సతీష్‌ను పాఠశాల పక్షాన అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ రామనర్సయ్య కు సన్మానం

తొర్రూరు జూలై 01 ప్రభాతవార్త



ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపులు డాక్టర్ రామనర్సయ్య లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం డాక్టర్స్ డే సు పురస్కరించుకుని తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్, జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు.అలాగే లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చంద శ్రీనివాస్, జాతీయ మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్, టిఎంజెఏ గౌరవ అధ్యక్షుడు బొద్దు అశోక్, ఉపాధ్యక్షుడు అనపర్తి వీరన్న,టి ఎంజెఏ తొర్రూరు డివిజన్ నాయకులు ఎడ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

తొర్రూరు జూలై 01 ప్రభాతవార్త



సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పిడిజి లయన్ డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి, పిఆర్సి కే యాదగిరి రెడ్డి లు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ నూర్గం రామ నరసయ్య ఆధ్వర్యంలో మంగళవారం లయ నిస్టిక్ ఇయర్ మొదటి రోజు సందర్భంగా తొర్రూరు అన్నారం రోడ్డులో డాక్టర్ మిరాజ్ ఆర్థిక సహాయంతో 150 మందికి అల్పాహార వితరణ,డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులకు సన్మానం,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి,సీజనల్ వ్యాధులపై రోహిత్ పిల్లల హాస్పిటల్ లో అవగాహన కల్పించి బ్రెడ్,బిస్కెట్ ప్యాకెట్స్ అందించి, తొర్రూరు గోశాలలో గోశాల నిర్మాణంలో భాగంగా పాస్ట్ ట్రెజరర్ తాటికొండ శ్రీనివాస్ రూ.6 వేలు, ఫాస్ట్ ట్రెజరర్ బోనగిరి శంకర్ రూ.10 వేల రూపాయలను గోశాల అధ్యక్షులు దారం కుమారస్వామి గారికి అందజేశారు.చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా ఆడిటర్ రాచకొండ జగదీష్ ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మైక్రో క్యాబినెట్ మెంబర్ ఆర్. వెంకన్న, క్లబ్ పెద్దలు తమ్మెర విశ్వేశ్వర రావు,రీజియన్ చైర్మన్ డి.సరేష్ , జోన్ చైర్మన్ చిదిరాల నవీన్,క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్, శ్రీనివాస్,క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ప్రతాపని వెంకటేశ్వర్లు,ఫాస్ట్ ట్రెజరర్ బోనగిరి శంకర్,ఫస్ట్ వైఫ్ ప్రెసిడెంట్ నాళ్ల కృష్ణమూర్తి,క్లబ్ సభ్యులు చిదురాల శ్రీనివాస్, రమణారెడ్డి,పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు

నరసింహుల పేట.... జూలై 1 ప్రభాతవార్త....



రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్ కుమార్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయిల్ ఫాం పంటలను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా ఆయిల్ ఫామ్ పంట సాగుకు అధిక ప్రోత్సాహం ఇస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు ఈ పంట సాగు చేసుకునే రైతులకు సబ్సిడీపై డ్రిప్పు రైతు నిర్వహణ ఖర్చు ప్రభుత్వమే కల్పిస్తుందని కావున రైతులు ఆయిల్ ఫాం పంటను సాగు చేసుకుని తక్కువ పెట్టుబడి తో ఆదాయం సాధించవచ్చునని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు వేముల ప్రభాకర్ రెడ్డి మల్సూర్ లచ్చు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పక్షి నెమలి పోలీసులకు అప్పజెప్పిన గ్రామస్తులు

నరసింహుల పేట... జూలై 1 ప్రభాతవార్త...



జాతీయ పక్షి నెమలిని స్థానిక గ్రామస్తులు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పజెప్పిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది మండల కేంద్రంలో నెమలిని కోతులు కుక్కలు తరిమేయడంతో ఇది గమనించిన గ్రామస్తులు మల్లేష్ వీరన్న సంపత్ నెమలి వాటి నుండి రక్షి ంచి పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు దీంతో పోలీస్ సిబ్బంది స్థానికులను అభినందించారు.

## ఉపాధ్యాయ బృందం గ్రామస్తుల సహకారంతో పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

నర్సింహులపేట... జూలై 1 ప్రభాతవార్త



ఉపాధ్యాయ బృందం గ్రామస్తుల సహకారంతో పెద్ద నాగారం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ హెడ్మాస్టర్ భూక్య లచ్చు అన్నారు. సోమవారం పెద్దనాగారం ఉన్నత పాఠశాలలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో పాఠశాల ఉపాధ్యాయులు డి సికందర్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం విష్ణు భూక్య నగేష్ నరసింహారెడ్డి వెంకటేశ్వర్లు రాజు వేణు మహేశ్వరి బాలాజీ నరసింహులు రవి నూతన ఇన్చార్జి హెడ్మాస్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం తప్పనిసరిగా ఉండాలని ఆయన ఉపాధ్యాయ బృందానికి సూచించారు.

## కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా పేద వారికి వైద్యాన్ని అందజేస్తున్న వైద్యులు

*ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉత్పత్తిలో భాగస్వాములై దేశ సంపద సృష్టించే అవకాశం ఉంటుందని అందుకు వైద్యులు మనిషిలోని శారీరక మానసిక రుగ్మతల్ని నిర్మూలించడానికి అహర్నిశలు కృషి చేయడం అభినందనీయమని భారత జాతీయ మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి తెలిపారు. వైద్యో నారాయణ అని పిలువబడే డాక్టర్స్ అమ్మ జన్మనిస్తే పునర్జన్మ నిచ్చే డాక్టర్స్ ఉండడం అభినందనీయమని నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ స్కీము డబ్బులు వెంటనే విడుదల చేసి సామాన్య హాస్పిటల్స్ ను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డాక్టర్స్ వృత్తిలో చేరి ప్రజలకు సేవ చేసే భాగ్యం అందుకోవడం అమోఘమైనది అన్నారు. ఈ అభినందన శుభాకాంక్షల కార్యక్రమంలో భారత్ బచావో వరంగల్ జిల్లా చైర్మన్ దొమ్మాటి ప్రవీణ్ కుమార్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమోళి పాల్గొన్నారు.




## పద్మశ్రీ వనజీవి రామయ్య 88వ జయంతి

*జులై 1, ప్రభాతవార్త, కాజీపేట*

:పద్మశ్రీ వనజీవి రామయ్య 88వ జయంతి సందర్భంగా కాజీపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాష్ మంగళవారం మధ్యాహ్నం ప్రాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయురాలు సమతా ఆధ్వర్యంలో మొక్కలు (రామా ఫలం, దానిమ్మ , కలువ లిల్లీ),మందారం) నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని దేశం కోసం ప్రకాష్ పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని నీరు పోసి కంటికి రెప్పలా సంరక్షి ంచుకోవడం అంతకన్నా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్ .సమత ,ఏ .శ్రీనివాస్ సమీనా సుల్తానా ,ఎం .అనిత, బి .నర్సయ్య, జి నాగరాజ్ డి వెంకటరమణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి మండల కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, జూలై 1, ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించి అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నక చేసినట్లు పార్టీ రాష్ట్ర పరిశీలకుడు యానాల అనంతరెడ్డి ప్రకటించారు. ఈమేరకు మంగళవారం ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించగా మండలశాఖ అధ్యక్షుడిగా మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన మెండె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన బొల్లికొండ శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా బూర్క మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ముత్యాల కోటయ్య, చెవులపల్లి వెంకటేశ్వర్‌రావు, అప్పాల ఏకాంబరం, కార్యదర్శులుగా మూడు రవి, బోడ భారతి, బోడ దేవేందర్, కోషాధికారిగా బోడ భద్రులను ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు.

## వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని అభినందన

*భాతవార్త సుబేదారి:*

చిన్న వయసులోనే రచయితగా వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కరీంనగర్, హుజురాబాద్ కు చెందిన వేదార్థ్ వడ్లూరి 143 పేజీల స్కోరాబ్: లస్ట్స్ లవ్ పుస్తకాన్ని రచించి వరల్డ్ బుక్ రికార్డు సాధించారు. మంగళవారం హన్మకొండ ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని ఎంపీ డా.కడియం కావ్య శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే, వేదార్త్ అసాధారణమైన కవితా ప్రతిభను ప్రదర్శించి, ప్రేమ యొక్క సారాన్ని సంగ్రహించి రాయడం గొప్ప విషయం అన్నారు. అతని రచన భావోద్వేగాలు, మానవ సంబంధాల అందాన్ని అన్వేషిస్తుందన్నారు. వేదార్త్ భాషపై పాండిత్యం మరియు పదాలు



పాఠకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు. ఇది ఔత్సాహిక కవులు మరియు రచయితలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. జీవితంలో ఇంత చిన్న దశలో కవిత్వం పట్ల వేదార్త్ కు ఉన్న అంకితభావం అతనికి ఇంతటి గుర్తింపును సంపాదించిపెట్టిందని తెలిపారు. భవిష్యత్తులో గొప్ప రచయితగా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని వేదార్త్ ను ఎంపీ డా.కడియం కావ్య ప్రోత్సహించారు.

## వైద్యులు ప్రాణదాతలు

*బీబీనగర్, జూలై 1 ప్రభాతవార్త:*



సమాజంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించి పునర్ జన్మ ప్రసాదించే వైద్యులు దైవ సమానులేనని, వైద్యులు ప్రాణదాతలు అని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస ఆధ్వర్యంలో, పాఠశాల ప్రిన్సిపాల్ కాశీ విశ్వనాథ్ పర్యవేక్షణలో జాతీయ వైద్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉష్ణోదయ ఆసుపత్రి అధినేత డాక్టర్ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛని అందజేశారు. నేటి సమాజంలో డాక్టర్ పాత్ర మరువలేనిదని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులలో వైద్యులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. మానవ రూపంలో ఉన్న దేవుళ్ళు డాక్టర్లు అని కొనియాడారు. జీవితంలో ప్రతి ఒక్కరికి ఎప్పుడో ఒకప్పుడు వైద్యుల అవసరం వస్తుందని, చిన్న జ్వరం నుండి పెద్ద శాస్త్ర చికిత్స వరకు ఏదో ఒక దశలో మన ప్రాణాలను కాపాడే వ్యక్తులుగా నిలుస్తారని అన్నారు. అలాంటి బాధ్యతాయుతమైన వృత్తిని చేపట్టిన డాక్టర్లకు కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేక దృష్టి

*భువనగిరి, జూలై 1 ప్రభాతవార్త:*



హుస్నాబాద్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మౌలిక సదుపాల కల్పనకు ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు .మంగళవారం ఆయభువనగిరి మండల పరిధిలోని హుస్సేనాబాద్ కాలనీ లో బస్వాపురం రిజర్వాయర్ ప్రాజెక్టులో ముంపుకి గురైనా బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు కేటాయించిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలిసి పరిశీలించారు.కాలనీకి కావాల్సిన అన్ని సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామస్తుల కోరిన విధంగా కొత్త రోడ్డు సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో త్వరగా మంచి నీటి, రోడ్డు, డ్రైనేజీ వంటి సదుపాయలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలతోనే ఆరోగ్య సమాజం

*గూడూరు, జూలై 1, ప్రభాతవార్త*



వైద్యులు అందించే సేవలతోనే ఆరోగ్య సమాజం నెలకొంటుందని, వారి సేవలు మరువలేనివని మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్‌డే) సందర్భంగా గూడూరు సిహెచ్‌సిని మంగళవారం ఆయన సందర్శించి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్నతో పాటు విధి నిర్వహణలో ఉన్న ఇతర డాక్టర్లను కూడా శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. అంనతరం ఇన్‌పేషంట్ వార్డులో ఉన్న రోగులను కలిసిన రమేష్‌నాయక్ వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరె కుమారస్వామి, హెచ్చు శివకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మని ఇస్తాడు

*భువనగిరి రూరల్ జూలై 1 ప్రభాతవార్త*

:అంతర్జాతీయ డాక్టర్ డే సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 21 మంది వైద్యాధికారులను రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పలుగుల ఆగేశ్వర్ మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మనిస్తాడని అందుకే డాక్టర్లను దేవుళ్ళతో పోలుస్తారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరిండెంట్ పాండు నాయక్ లు మాట్లాడుతూ వైద్య వృత్తి తరపున రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రపాల్గొన్నారు.

## ఉద్యానవనశాఖ రాయితీలపై అవగాహన

*గూడూరు, జూలై 1, ప్రభాతవార్త*

ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పరంగా రైతులకు అందించే రాయితీల గురించి అవగాహన కలిగించినట్లు మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్ తెలిపారు. ఈమేరకు మంగళవారం మండలంలోని తీగలవేణి గ్రామంలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. మామిడి, జామ, నిమ్మ, కూరగాయల సాగు కొరకు పందిర్ల ఏర్పాటు కొరకు, అదేవిధంగా ఆయిల్‌పామ్ సాగు కొరకు అందిచే రాయితీల గురించి వివరించినట్లు తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు వల్ల రైతులకు మంచి ఆదాయం సమకూరుతుందని కూడా సూచించినట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో సంబంధిత అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.



# దళారులను నమ్మి మోస పోవద్దు

## తాత్కాలిక పద్దతినె ఉద్యోగాలా భర్తీ

## వరంగల్ రీజినల్ మేనేజర్



హన్మకొండ బ్యూరో.జూలై 1.ప్రభాతవార్త

తాత్కాలిక పద్దతిన ఆర్ టి సి కండాక్టర్, డ్రైవర్ ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ విజయ భాను తెలిపారు.ఆర్ టి సి లో 2లక్షలకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు అనే వార్త లో ప్రచురణ అయ్యింది. ఆ విషయంలో రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ఇట్టి ఉద్యోగాలు కేవలం తాత్కాలిక పద్దతిన ఔట్సోర్సింగ్ ద్వారా ఏమిస్తున్నట్టు తెలిపారు. ఇట్టి ఉద్యోగాలు నామ మాత్రమే తెలిపారు. ప్రభుత్వం ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్ ఉద్యోగ భర్తీ ని ఔషోర్చింగ్ ద్వారా నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీతో కొంతకాలంగా కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారు. వారికి మాత్రమే ఈ కాంట్రాక్టు ఇవ్వడానికి నిర్ణయించాం. అందులో కూడా ఐదు సంవత్సరాలు పైబడి ఆర్టీసీలో కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎవరైనా దళారులు అభ్యర్థులనుండి డబ్బులు అడిగితే మా దృష్టికి తీసుకువస్తే వారిపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఆయన వెల్లడించారు. అభ్యర్థులు అపోహలకు పోకుండా ఇది కేవలం తాత్కాలిక పద్ధతిని మాత్రమే తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఉద్యోగ నియామకాల్లో ఉద్యోగలు గడువు ఉండదని తెలిపారు. ఇప్పుడైనా ఉద్యోగం నుండి తొలగించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# నూరు శాతం ఉత్పత్తి సాధన కోసం ప్రణాళికలు

## సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి

భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని ఈ ఆర్థిక సంవత్సరంలో నూరు శాతం ఉత్పత్తిని సాధించటం కోసం ప్రణాళికలను రూపొందించటం జరుగుతుందని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ మాసంలో వర్షాల కారణంగా ఉత్పత్తి చేయలేకపోయామని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎప్రిల్ నుండి జూన్ వరకు 1128200 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 77 శాతంతో 873725 టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయటం జరిగిందని వెల్లడించారు. కేటికే 1లో 62300కు 40429, కేటికే 5లో 74800కు 39286, కేటికే 6లో 45600కు 28600, కేటికే 8లో 105500కు 41953, కేటికే ఓసీపీ 02లో 360000కు 345917, కేటికే ఓసీపీ 03లో 480000కు 377540 టన్నుల ఉత్పత్తి చేయటం జరిగిందన్నారు. అదే విధంగా గత జూన్ మాసంలో 354600 టన్నులకు 284176 టన్నులు ఉత్పత్తి చేసి 80శాతం నమోదు చేశామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తిని పెంచటంలో భాగంగా కేటికే ఓసీపీ 03లో మరో ఓబి కాంట్రాక్టర్‌కు అప్పగించటం జరిగిందని, మరో మూడు మాసాల్లో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. అండర్‌గ్రౌండ్ గనులలో ఉత్పత్తిని పెంచటంలో భాగంగా ఇసుక సమస్యను అధిగమించటం కోసం ఇసుక క్వారీ కోసం ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపటం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి చేస్తున్న విద్యుత్‌ను ఇతర సంస్థలకు అమ్మటం కోసం ప్రభుత్వం అనుమతి వచ్చిందని, 20 నుండి 30 శాతం విద్యుత్‌ను ఇతరులకు అమ్మటం జరుగుతుందన్నారు. గడ్డిగానిపల్లి, కొండంపల్లి గ్రామాలను తరలించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, మరో ఆరు మాసాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు.

**సింగరేణిలో 99 శాతం ఉత్పత్తి........**



సింగరేణి సంస్థలో గత జూన్ మాసంలో 99 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు చేయటం జరిగిందని జీఎం రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కొత్తగూడెంలో 1126500కు 1223207, ఇల్లందులో 214994కు 224401, మణుగూరులో 986500కు 1036151, బెల్లంపల్లిలో 200000కు 261889, మందమర్రిలో 224000కు 153599, శ్రీరాంపూర్‌లో 553300కు 489920, ఆర్జీ 1లో 377100కు 356263, ఆర్జీ 2లో 550000కు 720574, ఆర్జీ 03లో 480000కు 408942, అడ్రియాలలో 95400కు 12405, భూపాలపల్లిలో 354600కు 284177 టన్నుల ఉత్పత్తి చేశామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్‌ఓటుజీఎం కవీంద్ర, ఏజీఎం జోతి, రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

## -జిల్లా కలెక్టర్

## అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కురవి మండలం బలపాల గ్రామంలో జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్ మెగా మేళాలో ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ బోర్లకింద ఆయిల్‌ఫామ్, పండ్లతోటలు, కూరగాయలు, పూలు, మల్బారీ పలు రకాల ఉద్యాన పంటలు సాగుచేయాలన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యమ్నాయ పంటల సాగు గడపగడపకు ఆయిల్‌ఫామ్ సాగు ఒక ఏకరానికని పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఏకరానికి లక్షకు పైగా ఆదాయం



నెలనెల స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 8వేల ఏకరాలకు పైగా పామాయిల్ సాగు అవుతుందని, 1350ఏకరాల్లో పామాయిల్ గెలల దిగుబడి మొదలై ప్రతి రైతు ఏకరానికి లక్షరూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఏకరాల లక్ష్యంతో ఇప్పటి వరకు 663ఏకరాల్లో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందారన్నారు. ప్రతి రైతు పొలం గట్లమీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌ఫామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా దాబాల మీద, ఇంటిముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయాలను సాగుచేసుకోవాలని, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. నూతన రకాల సాగు, ప్రోటేస్లలో నారు పెంపకం, ఎత్తుమడులు, మల్చింగ్, బిందుసేద్యం, ఫర్టిగేషన్, వేపపిండి, ఆముదంపిండి వాడకం, వేపనూనె పిచికారి, పసుపురంగు అట్టాలు వాడకం, సిఫారసు చేసిన ఎరువుల వాడకం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటాసాగు తదితర పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బజ్జూరి ఉమ, రమేష్, హన్మంతరావు, చంద్రారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్, వ్యవసాయ అధికారి నర్సింహారావు, ఉద్యానవన అధికారి శాంతిప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి లయ, ఆయిల్‌ఫెడ్ క్షేత్రసిబ్బంది నాగరాజు, చంద్రప్రకాష్, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి హరి, బిందుసేద్య ప్రతినిధి ఆగస్టీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పక్కాగా పారిశుద్ధ్య నిర్వహణ

## - భూగర్భ జలాల పెంపుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు.సెంటర్‌ఫర్ గుడ్ గవర్నస్ కార్యక్రమం కింద మంగళవారం తమిళనాడు నుండి సర్పంచ్, బ్లాక్ ప్రసిడెంట్, అధికారులు జిల్లాకు క్షేత్రస్తాయి పరిశీలనకోసం వచ్చారు. ఈసందర్భంగా వారిని లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి డిపోఓ స్వరూప తీసుకెళ్లి తడి పొడి చెత్త, పారిశుధ్య నిర్వహణ, నర్సరీలో మొక్కల పెంపకం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు.అనంతరం జడ్పీ కార్యాలయనికి వచ్చిన తమిళనాడు బృందంతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సమావేశం అయ్యారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ గ్రామపంచాయతీ లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ, తడి, పొడిచెత్త నిర్వహణ ద్వారా వస్తున్న ఆదాయం, నర్సరీలో మొక్కల పెంపకం విధానం, భూగర్భజలాలను పెంచేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం, తద్వారా పెరిగిన ఆయకట్టు, పంటల సాగు, పక్కాగా శానిటేషన్ నిర్వహణ వల్ల సీజనల్ వ్యాధులను అరికడుతున్న తీరును సర్పంచ్ బృందానికి కలెక్టర్ వివరించారు. జడ్పీ సీఈఓ మాధురిషా, డిపిఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం కనీస మౌలిక సదుపాయాలు కల్పనపై విద్యా, టిజిడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జూనియర్ కళాశాలల్లో



కనీస సౌకర్యాలు కల్పనకు జిల్లాలోని 5 జూనియర్ కళాశాలలకు 41.07 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇట్టి నిధులతోమౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ఈ నిధులతో సివిల్ మరమ్మతులు, ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి సదుపాయాలపై ఫోకస్ చేయాలని, ఇట్టి పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, టీజడబ్ల్యూఐడిసి డిఈ రామకృష్ణ, ఏఈ మహేందర్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.